
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police
station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారం


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 275 విశాఖపట్నం, 18 ఆగస్టు 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## ఏపీలో గ్రూప్-1 నియామకాల తుది ఫలితాల విడుదల




ఏపీలో గ్రూప్-1 నియామక పరీక్షల తుది ఫలితాలను ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఇంటర్వ్యూల అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితాను ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ గురువారం విడుదల చేశారు.

16 కేటగిరీల్లో 110 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసినట్టు సవాంగ్ వెల్లడించారు. స్పోర్ట్స్ కోటాలో ఒక పోస్టు నియామకంపై తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. అతి తక్కువ వ్యవధిలో ఫలితాలు ప్రకటించామని చెప్పారు. ఏపీపీఎస్సీ ఫలితాల పరంగా ఇదొక రికార్డు అని తెలిపారు.

2022 సెప్టెంబరులో మొత్తం 111 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చామని, 2023 జనవరి 8న ప్రిలిమ్స్ నిర్వహించి జనవరి 27న ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల చేసినట్టు సవాంగ్ వెల్లడించారు. ఇక, జూన్ 3 నుంచి 10వ తేదీ వరకు మెయిన్స్ నిర్వహించి, మెయిన్స్‌లో అర్హత పొందినవారికి ఆగస్టు 2 నుంచి 11 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు వివరించారు. కాగా, ఏపీపీఎస్సీ ఫలితాల్లో భానుశ్రీ, లక్ష్మీ, అన్నపూర్ణ, ప్రత్యూష మొదటి ర్యాంకు సాధించగా భూమిరెడ్డి భవాని, కంబాలకుంట లక్ష్మీప్రసన్న, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, భానుప్రకాశ్ రెడ్డి టాప్-5లో నిలిచారు.

## ఏపీపీఎస్సీ, యూపీఎస్సీ ద్వారా నిర్వహించబోతున్న పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏపీపీఎస్సీ, యూపీఎస్సీ ద్వారా నగరంలో నిర్వహించబోతున్న పోటీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాస మూర్తి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏపీపీఎస్సీ, యూపీఎస్సీ ద్వారా నిర్వహించబోవు పరీక్షలకు సంబంధించి నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 18, 19, 21, 22 తేదీలలో నాలుగు రోజులపాటు నగరంలో నిర్వహించు ఏపీపీఎస్సీ పోటీ పరీక్షలకు మరియు 19, 20 తేదీలలో జరుగు యూపీఎస్సీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఏపీపీఎస్సీ నిర్వహించు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్షకు 5115 మంది, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్ సీర్ -530 మంది, శాంపిల్ టేకర్ పరీక్షకు 166 మంది హాజరు కానున్నారని తెలిపారు. ఏపీపీఎస్సీ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు షిఫ్టులలో ఆన్లైన్ విధానంలో జరుగుతాయన్నారు. అభ్యర్థులు ఉదయం పరీక్షకు ఉదయం 8 గంటల నుండి 9 గంటల లోపు, అదేవిధంగా మధ్యాహ్నం పరీక్షకు ఒంటి గంట నుండి 2 గంటల లోపు పరీక్షా కేంద్రాల లోపలకు ఖచ్చితంగా చేరుకోవాలని ఆయన అన్నారు . ఆ తర్వాత ఎట్టి పరిస్థితిలోనూ లోపలకు అనుమతించబోమని జిల్లా రెవెన్యూ అధికారి స్పష్టం చేశారు. ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణకు నగరంలో 4 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

(మిగతా 2లో)

## ఉన్నత విద్యలో పేదపిల్లలకు ప్రపంచస్థాయి కోర్సులు : సీఎం




గుంటూరు: విద్యారంగంలో మరో విప్లవాత్మక మార్పునకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు శ్రీకారం చుట్టారు. ఇక నుంచి ఉన్నతవిద్యలో ప్రపంచస్థాయి కోర్సులు.. అదీ అత్యుత్తమ యూనివర్సిటీల సర్టిఫికెట్ కోర్సులు ఉచితంగా అందించబోతోంది ఏపీ ప్రభుత్వం. ఇందుకోసం ప్రఖ్యాత సంస్థ ఎడెక్స్‌తో ఎంవోయూ కుదుర్చుకుంది.

ప్రఖ్యాత మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కంపెనీ ఎడెక్స్‌తో ఏపీ సర్కార్ ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎడెక్స్ సీఈవో, 'పద్మశ్రీ' అనంత్ అగర్వాల్ ఈ ఒప్పందంపై స్వయంగా సంతకం చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా.. హార్వర్డ్, ఎంఐటీ, ఆక్స్‌ఫర్డ్, క్రేంబ్రిడ్జ్ సహా పలు ప్రపంచ అత్యుత్తమ వర్సిటీల నుంచి సంయుక్త సర్టిఫికెట్లను విద్యార్థులకు అందిస్తారు.

ఈ ఒప్పందం (మిగతా 2లో)

## బంగాళాఖాతంలో అల్పపీడనం



ఈశాన్య బంగాళాఖాతం దానికి ఆనుకుని ఉన్న మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది దక్షిణం వైపుకు వంగి ఉంది. దీని ప్రభావంతో నేటికి ఉత్తర బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. అందుకు అనుకూలమైన పరిస్థితిలో ఉన్నాయి. దీంతో ఏపీలో అక్కడక్కడ మోస్తరు వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడనం ఏర్పడిన తర్వాత ఏపీలో చాలా జిల్లాల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ సునంద తెలిపారు.

**మండుతున్న ఎండలకు కారణమదే**

మాన్సూన్ సీజన్ అయినప్పటికీ జూలైలో కురిసిన వర్షాలు ఆగస్టులో లేవు. రుతుపవన ద్రోణి భారతదేశం వైపు ఉంది. మరోవైపు రుతుపవనాలు బలహీనంగా మారాయి. వాస్తవానికి వర్షాకాలంలో మేఘాలు దట్టంగా కమ్ముకోవడం వల్ల ఉష్ణోగ్రతలో తగ్గుతాయి వాతావరణం చల్లబడుతుంది. గత కొన్ని రోజులుగా ఏపీలో ప్రతికూలమైన పరిస్థితులు ఉన్నాయి. ఆకాశంలో మేఘాలు లేకపోవడంతో నిర్మలంగా మారింది. దీంతో సూర్యుని కిరణాలు నేరుగా భూమి పైకి పడుతున్నాయి. ఆ కారణంగా ఆగస్టు మొదటి పక్షంలో ఉష్ణోగ్రతలు, ఎండ తీవ్రత పెరిగింది. చాలా చోట్ల ఈ సీజన్లో ఉండాల్సిన ఉష్ణోగ్రతల కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యాయి.

**ఆ రోజుల్లో విస్తారంగా వర్షం**

అయితే బంగాళాఖాతంలో ప్రస్తుత పరిస్థితులు అల్ప

(మిగతా 2లో)

## గంగవరం పోర్టులో ఉద్రిక్తత



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలోని గంగవరం పోర్ట్ బంద్‌కు అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. దీంతో పోర్ట్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. గంగవరం పోర్ట్ మెయిన్ గేటుకు 100 మీటర్ల దూరంలో అదనంగా భారీ గేటు ఏర్పాటు చేసి ఇరువైపులా భారీ ఇనుప కంచె ఏర్పాటు చేశారు. తమకు వేతనాలు పెంచాలని, యాజమాన్యం వేధింపులు ఆపాలని 45 రోజులుగా కార్మికులు దీక్షలు చేస్తున్నారు. యాజమాన్యం స్పందించకపోవడంతో పోర్ట్ బంద్‌కు పిలుపునిచ్చాయి అఖిలపక్ష కార్మిక సంఘాలు. దీంతో విశాఖ గంగవరం పోర్ట్ దగ్గర టెన్షన్ వాతావరణం నెలకొంది. ఆందోళనకారులు ఇనుప కంచెను దాటుకుని వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట జరిగింది. వేతనాలు పెంచాలి, వేధింపులు ఆపాలంటూ కార్మికులు నినాదాలు చేశారు. దీంతో పలువురు ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు. గంగవరం పోర్ట్ బంద్‌కు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపునకు రాజకీయ పార్టీలు కూడా మద్దతు ప్రకటించాయి. దీంతో గంగవరం పోర్టు దగ్గర ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

## ఏయూ ఇంజనీరింగ్ కళాశాలతో బిఐఎస్ అవగాహన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు, బిఐఎస్ జాయింట్ డైరెక్టర్ వేదుల సాయికృష్ణ సంతకాలు చేసారు. రెండు సంస్థలు సంయుక్తంగా ప్రమాణాలు మెరుగుపరచే అంశాలలో పనిచేస్తారు. ఏయూ సిఈ నుంచి ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేసి, వారిని ఎడ్యుకేషన్ ఔట్‌రీచ్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారు. సంయుక్తంగా

(మిగతా 2లో)

## ఘనంగా 'శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు'



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీ కనక మహా లక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా జరుగు 'శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు' అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అత్యంత ఘనంగా నిర్వహించే కారణ లక్ష్మి పూజలను వేదమంత్రములతో నాదస్వర సుస్వరాల మధ్య గురువారం ఉదయం గం.8.45లకు దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేశ్ కుమార్ దంపతులు జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతి పూజ నిర్వహించి తదుపరి అమ్మవారికి విశేషపూజ నిర్వహించారు. ఈ విశిష్ట శ్రావణ

(మిగతా 2లో)


జన్మదిన శుభాకాంక్షలు




మంచి మనిషి నిగర్వి,
నిరాడంబరులు
మాజీ శాసనసభ్యులు
మా ప్రియతమ నాయకులు




వేగి గోపి కృష్ణ
మాజీ ఎంపీపీ
కశింకోట

గౌ॥ శ్రీ పీలా గోవింద సత్యనారాయణ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



ఆహ్వానము
కళావేదిక
కల్చరల్ & ఛారిటబుల్ ట్రస్ట్
ఆధ్వర్యంలో
టి.వి. నాగేశ్వరరావు (సహి) విరచిత
సమాజ చైతన్య దీపికలు
వచన కవితా సంపుటి
పుస్తక ఆవిష్కరణ సభ
పౌర గ్రంథాలయం, హాల్ నెం. 2, ద్వారకానగర్, విశాఖపట్నం.
తేది 20-08-2023 ఆదివారం ఉ॥ 10:00 గం॥లకు

సభాధ్యక్షులు : డా॥ నండూరి రామకృష్ణ గారు
వ్యవస్థాపక అధ్యక్షులు, కళావేదిక
ముఖ్య అతిథి : పద్మశ్రీ డా॥ కూటికుప్పల సూర్యారావు గారు
ప్రముఖ వైద్యులు, రచయిత
పుస్తక విశ్లేషకులు : డా॥ దామెర వెంకట సూర్యారావు గారు
ప్రముఖ రచయిత మరియు సాహితీ విశ్లేషకులు
ఆత్మీయ అతిథి : కల్నల్ ఎ.కె. సుబ్బారావు గారు
అధ్యక్షులు, గ్రేటర్ విశాఖ సిటీజన్స్ ఫోరమ్
విశిష్ట అతిథి : వంకాయల సన్యాసిరాజు (తాతాజీ)
అధ్యక్షులు, భారత వికాస్ పరిషత్, ఎ.పి., విశాఖపట్నం.

అందరూ ఆహ్వానితులే

శ్రీమతి శ్రీమణి — కార్యదర్శి
శ్రీ అరుణం — నిర్వాహకులు
డా॥ బి. రజని — సంయుక్త కార్యదర్శి

# అన్నమయ్య జన్మించిన తాళ్లపాకకు మహర్దశ కలిగేనా..? టీటీడీ దత్తత తీసుకున్నా ఫలితం లేదంటూ స్థానికుల ఆవేదన

**అన్నమయ్య:** పద కవితా పితామహుడు తొలి తెలుగు వాగ్గేయకారుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక. కడప చెన్నై ప్రధాన రహదారిలో రాజంపేట మండలం బోయినపల్లి నుంచి 3 కిలో మీటర్ల దూరంలో ఉంది ఈ తాళ్లపాక గ్రామం. ఆ గ్రామం అభివృద్ధికి నోచుకోక నిరాదరణకు గురై, తన శోభను క్రమక్రమంగా కోల్పోతూ వస్తోంది. ఈ క్రమంలోనే తాళ్లపాక అభివృద్ధికి టీటీడీ చిత్తశుద్ధితో పనిచేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అన్నమయ్య చరిత్రను ఓ సారి గమనిస్తే తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు అన్నమయ్య సాధారణ భాషలో గేయాలను కూర్చేవారు, అన్నమయ్యకు పద కవితా పితామహుడు అని బిరుదు కూడా ఉంది. దక్షిణాపథంలో భజన సంప్రదాయానికి, పదకవితాశైలికి ఆద్యుడు అన్నమయ్య. గొప్ప వైష్ణవ భక్తుడు.

అన్నమయ్య తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని, అహోబిలంలోని నరసింహ స్వామిని, ఇతర వైష్ణవ సంప్రదాయ దేవతలను కీర్తిస్తూ రచించిన 32 వేలకు పైగా కీర్తనలు ఏంతో ప్రచుర్యం పొందాయి. అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలలో భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం, భావ లాలిత్యం



పెనవేసుకొని ఉంటాయి. అందువల్లనే అయన పాటలు ఎంతో సులువుగా పాడటానికి ఇంపుగా ఉంటాయి. ఆయన తన పాటలతో చరిత్రలో ప్రతేక స్థానం పొందారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట మండలం తాళ్ళపాక గ్రామంలో అయన 1408వ సంవత్సరం నారాయణసూరి, లక్కమాంబల కు జన్మించాడు. 1980 సంవత్సరంలో తాళ్లపాక గ్రామాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు దత్తత తీసుకున్నారు. అప్పటి నుంచి అక్కడున్న అన్నమయ్య ధ్యాన మందిరంతో పాటు, సిద్దేశ్వర చెన్నకేశవ స్వామి ఆలయాల ఆలనా పాలనా టీటీడీనే చూసుకుంటోంది.

**తాళ్లపాక గ్రామానికి టీటీడీ హుండీలో పావలా వంతు**

పద కవిత పితామహుని తన గానామృతంతో లోలలాడించిన అన్నమాచార్యుల వారికి, తాళ్లపాకకు తిరుమల ఉండి ఆదాయంలో పావలా వంతు భాగం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

కానీ అన్నమయ్య జన్మించిన జన్మస్థలం నిరాదరణకు గురైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే 2008వ సంవత్సరంలో రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తాళ్లపాక అభివృద్ధికి కొంతమేర కృషి చేశారని చెప్పకోవచ్చు. అప్పట్లో టిటిడి చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి హయాంలో అన్నమాచార్యుల జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అప్పట్లో బోయినపల్లి లోని ప్రధాన రహదారిలో 108 అడుగుల అన్నమయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు తాళ్లపాక గ్రామానికి అనేక వరాల వర్షం కురిపించారు నేతలు. తాళ్లపాక గ్రామానికి ప్రధాన రహదారి నుంచి నాలుగు లైన్ల రోడ్డుతో పాటు, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం, తాళ్లపాక చెరువును పుష్కరిణిగా మార్చడం, భక్తుల సౌకర్యార్థం వసతి భవనాలను నిర్మించడం వంటి ఎన్నో హామీలు ఇచ్చారు అయితే అవన్నీ క్రమేపి హామీలుగానే మిగిలిపోయాయి. ప్రస్తుతం తిరిగి టిటిడి చైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డి నియమితుల అవడంతో స్థానిక ప్రజల్లో కొత్త అసలు మొలకెత్తాయి. తిరిగి ఈ ప్రాంతం మీద కరుణాకర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తున్నారు. తాళ్లపాకకు టీటీడీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని ఆశతో ఉన్నారు.

# మూసీ నది ఒడ్డున ఉండే పేదలకు 10వేల డబుల్ డెబ్రూం ఇళ్లు, కబ్జాల తొలగింపు

**హైదరాబాద్:** నగరంలో మూసీ నది ఒడ్డున దుర్భర పరిస్థితుల్లో నివాసం ఉంటున్న పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ అభివృద్ధి అంశాలపై ఎమ్మెల్యేలతో కేటీఆర్ చర్చించారు.

మూసీ పరిధిలోని పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. మూసీ పరిధిలో ఆక్రమణలు తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఆక్రమణల తొలగింపులో ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నిర్మించి ఇస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని



ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా మంత్రికి వినతిపత్రం సమర్పించారు.

సుమారు 10 వేల ఇండ్లను కేటాయించాలని ప్రజాప్రతినిధులు ప్రతిపాదించారు. ఈ క్రమంలో మూసీలో ఆక్రమణలు తొలగించాక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే మూసీ ప్రాజెక్టు అభివృద్ధి పనులపై ప్రాథమిక విచారణ పూర్తయింది.

హైదరాబాద్ నగరంలో వరద నివారణ కోసం చేస్తున్న కార్యక్రమాలకు మద్దతుగా స్వయంగా ఎమ్మెల్యేల నుంచి వచ్చిన ఈ ప్రతిపాదనపైన మంత్రి కేటీఆర్ అభినందించారు. ఇందులో భాగంగా ఇప్పటికే గుర్తించిన మూసీ నదిలో నివాసం ఉంటున్న పేద ప్రజలను, అక్కడి ప్రమాదకర పరిస్థితుల నుంచి తప్పించి సురక్షిత ప్రాంతాలకు తరలించి డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయిస్తుందని తెలిపారు.

కబ్జాలను అడ్డంకులను తొలగిస్తే భవిష్యత్తులో మూసి పరివాహక ప్రాంతాలకు వరద ప్రమాదం తగ్గుతుందన్న ఆశాభావాన్ని మంత్రి కేటీఆర్ వ్యక్తం చేశారు. ఎస్ఎన్ డీపీ రెండవ దశ కార్యక్రమానికి సంబంధించిన పనులను త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. హైదరాబాద్ నగరంలో వాననీటి నిర్వహణ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. మరోవైపు, ఇప్పటికే ప్రకటించిన విధంగా వచ్చే వారంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని.. ఈ మేరకు ఆయా నియోజకవర్గాల్లో గుర్తించిన లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామని మంత్రి కేటీఆర్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో కూలిన గోడ.. విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

**నంద్యాల:** అదొక ప్రభుత్వ పాఠశాల. గోడలు పాచిపట్టి రంగు వెలిసిపోయి పురాతన భవనం తలపించేలా ఉన్నాయి. వానకు నానిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. ఆ గోడల మధ్యలోనే ఎందరో పసిపిల్లలు చదువుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాల కావడంతో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు అక్కడే పాఠాలు చెబుతున్నారు. ఉన్నట్లుండి పాఠశాల భవనం గోడ కుప్పకూలిపోయింది. సరిగ్గా అదే సమయానికి విద్యార్థులందరూ మధ్యాహ్న భోజనానికి బయటికి వెళ్లారు. కూలిన గోడ తాలూకు రాళ్లు విద్యార్థుల బ్యాగులపై చెల్లాచెదురుగా పడిపోయాయి. గోడ కూలిన సమయంలో పిల్లలు ఉండి ఉంటే ఆ దృశ్యం తలచుకుంటేనే వెన్నులో వణుకుపుట్టేలా ఉంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ఆ పాఠశాలలో ఇప్పటి వరకూ పనులు ఎందుకు ప్రారంభించలేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం హుసేనాపురం గ్రామంలో చోటుచేసుకుంది.

వివరాల్లోకెళ్తే నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం హుసేనాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. తరగతి గది గోడ కూలిపోయింది.

ఆ సమయంలో విద్యార్థులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రాథమిక పాఠశాలలో మొత్తం 38 మంది పిల్లలున్నారు. తరగతి గదిలో సుమారు 28 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రమాద సమయంలో విద్యార్థులందరూ భోజనానికి బయటికి వెళ్లడంతో ప్రాణ నష్టం తప్పింది.



పాఠశాల భవనం మరమ్మత్తు చేసేందుకు నాడు నేడు కింద రూ.12.5 లక్షలు మంజూరయ్యాయి. అయినప్పటికీ పనులు మాత్రం మొదలు పెట్టలేదు. ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పై అధికారులకు ఫిర్యాదు చేశారు.



## పంచాంగం

శుక్రవారం 18-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
శ్రావణ మాసం

తిథి : శు. విదియ సా. 05.23
నక్షత్రం : పుబ్బ రా. 10.02
వర్జ్యం : ఉ. 04.14 ల 06.01

# ప్రముఖ జర్నలిస్టు 'బాబాయ్' ఇక లేరు!



ప్రముఖ జర్నలిస్ట్ సీహెచ్‌వీఎం కృష్ణారావు కన్నుమూశారు. క్రానికల్ కృష్ణారావుగా, బాబాయ్‌గా, జర్నలిస్టు, పొలిటికల్ సర్కిళ్లలో ఆయన సుపరిచితులు. జర్నలిజం రంగంలో ఆయనకు 47 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉంది. ఏడాది కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న కృష్ణారావు అనారోగ్యంతో మరణించారు.

ప్రముఖ దినపత్రికలైన ఆంధ్రభూమి, దక్కన్ క్రానికల్ తదితర పత్రికల్లో ఆయన సుదీర్ఘ కాలం పనిచేశారు. 1975లో ఒక సాధారణ స్ట్రింగర్‌గా కెరీర్‌ను ప్రారంభించిన కృష్ణారావు అనతికాలంలోనే జర్నలిజం రంగంలో ఉన్నత స్థానాలకు ఎదిగారు. తన సుదీర్ఘ కెరీర్‌లో పలు ప్రముఖ తెలుగు పత్రికల్లోనే కాకుండా ఇంగ్లీష్ వార్తా పత్రికల్లోనూ ఆయన విధులు నిర్వర్తించారు. ఆయనకు భార్య, ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ సీహెచ్ఎంవీ కృష్ణారావు మృతి పట్ల తెలంగాణ సీఎం కేసీఆర్, కేంద్ర కేబినెట్ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క, తదితరులు తీవ్ర సంతాపం ప్రకటించారు.

అభ్యుదయ భావాలు కలిగిన కృష్ణారావు సీనియర్ జర్నలిస్టుగా ఎన్నో సేవలు అందించారని కేసీఆర్ కొనియాడారు. ప్రజా ప్రయోజనాల కోణంలో ఆయన వార్తలు రాసేవారని, టీవీ చర్చల్లోనూ అర్థవంతమైన విశ్లేషణలు చేసేవారని కేసీఆర్ గుర్తు చేశారు. ఆయన టీవీ చర్చలు ఆలోచన రేకెత్తించేవిగా వుండేవని కొనియాడారు. 40 ఏళ్లకు పైగా జర్నలిజం రంగంలో అనుభవం ఉన్న కృష్ణారావు మృతి పత్రికా రంగానికి తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సీనియర్ జర్నలిస్టు, ప్రముఖ విశ్లేషకుడు సీహెచ్ఎంవీ కృష్ణారావు పాత్రికేయ విలువలకు పట్టం గట్టారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాత్రికేయ రంగానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని చెప్పారు. ఆయన మరణం తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.

కృష్ణారావు జర్నలిజంలో సరికొత్త విలువలకు ఆద్యుడిగా నిలిచారని భట్టి విక్రమార్క కొనియాడారు. ఏ మీడియా సంస్థలో పనిచేసినా తనదైన ముద్ర వేసిన ఆయన మరణం పత్రికా రంగానికి తీరని లోటుగా భావిస్తున్నానని విచారం వ్యక్తం చేశారు.

తెలుగు, ఇంగ్లీష్ జర్నలిజంలో కృష్ణారావు మంచి ప్రావీణ్యం పొందారని ఏపీ సీఎం వైఎస్ జగన్ కొనియాడారు. జర్నలిస్ట్‌గా కిందిస్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కృష్ణారావు మృతి పట్ల తెలంగాణ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఏపీ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ తదితరులు సంతాపం తెలిపారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## ఏపీపీఎస్సీ , యూపీఎస్సీ ద్వారా నిర్వహించబోతున్న పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచెస్, ఇతర స్మార్ట్ పరికరాలను తీసుకురాకూడదని ఆయన చెప్పారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాలు, త్రాగు నీరు , విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని అధికారులను డిఆర్వో ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు చేరవేత మొదలుకొని పరీక్ష పూర్తయ్యాక బండిల్స్ ను ఏపీపీఎస్సీ కి చేరవేసే వరకు నిబంధనలను అనుసరించి పనిచేయాలని లైజనింగ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్ లకు ఆయన సూచించారు.

**ఈనెల తేది 19, 20 న కంబైన్డ్ రిక్రూట్మెంట్ పోటీ పరీక్ష :** అదేవిధంగా ఈనెల తేది 19, 20 లలో యూపీఎస్సీ నిర్వహించ బోతున్న కంబైన్డ్ రిక్రూట్మెంట్ పోటీ పరీక్ష -2023 జిల్లాలో రెండు రోజుల పాటు జరుగుతాయని చెప్పారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు రెండు షిఫ్టులలో జరుగుతాయన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో 1632 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు నగరంలో 4 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

విశాఖ నగరంలో జరుగు ఈ పరీక్షలకు ఎలాంటి లోపాలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని దిశా నిర్దేశం చేశారు .

ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ ఎన్.వెంకటరావు, సెక్షన్ ఆఫీసర్ మల్లికార్జునరావు, ఎఎస్ఒ పద్మ ప్రియ, యూపీఎస్సీ అధికారులు,

జీవిఎంసి, పోలీస్, మెడికల్, ఈపిడిసిఎల్, ఆర్టీసీ, వివిధ కాలేజీల లైజనింగ్ ఆఫీసర్లు, రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలో పేదపిల్లలకు ప్రపంచస్థాయి కోర్సులు : సీఎం

ఉన్నత విద్యలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని సీఎం వైఎస్ జగన్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. నిరుపేద విద్యార్థులకు ఈ ఒప్పందం కారణంగా మరింత మేలు జరుగుతుంది. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థికి ప్రపంచప్రఖ్యాత యూనివర్శిటీల కోర్సులను నేర్చుకునే అవకాశం ఉంటుంది. కోర్సులు చేసిన విద్యార్థులకు హార్వర్డ్, ఎంఐటీ, క్రేంబ్రిడ్జి, ఆక్స్‌ఫర్డ్ లాంటి యూనివర్శిటీలతో ఎడెక్స్ సంయుక్త సర్టిఫికేషన్ విద్యార్థులకు లభిస్తుంది.

శాస్త్ర, సాంకేతిక, సామాజిక, సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన వివిధ రకాల సబ్జెక్టులు, ఈ ఒప్పందం ద్వారా అందుబాటులోకి వస్తాయి. మన దేశంలో లభ్యంకాని ఎన్నోకోర్సులను కూడా నేర్చుకునే అవకాశం వస్తుంది. ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి కోర్సులే కాదు, ఆర్ట్స్, కామర్స్‌లో పలురకాల సబ్జెక్టులకు చెందిన కోర్సులు ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి. అంతిమంగా మంచి ఉపాధి, ఉద్యోగావకాశాలు రాష్ట్ర విద్యార్థులకు దక్కాలి అని సీఎం జగన్ ఆకాంక్షించారు.

ఇదిలా ఉంటే సీఎం జగన్ అధికారం చేపట్టాక పేద విద్యార్థులకు సంక్షేమ పథకాల ద్వారా అండగా, ఆసరాగా నిలవడంతో పాటు విద్యారంగానికి సంబంధించిన ఎన్నో గొప్ప సం?స్కరణలు తీసుకొచ్చారు. ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా ఏపీ విద్యార్థులను తీర్చిదిద్దాలనే ఆయన ధృఢ సంకల్పం ఇవాళ ఈ ఒప్పందంతో మరో అడుగు ముందుకు వేసినట్లయ్యింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

పీడనం ఏర్పడేందుకు అనుకూలంగా మారాయి. దీంతో రాగల వారం రోజుల్లో ఏపీ వ్యాప్తంగా తెలుగు నుంచి మోస్తారు వర్షాలు కొన్నిచోట్ల విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇప్పటికే ఆ ప్రభావం కనిపిస్తోంది. కొన్ని చోట్ల చిరుజల్లులు కురుస్తున్నాయి. ఈనెల 18, 19 తేదీల్లో భారీ వర్ష సూచన కూడా ఉందని చెబుతున్నారు విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్.

**ఆ జిల్లాకు**

అయితే నెల్లూరు జిల్లాలో ఉష్ణోగ్రతలు కొనసాగి క్రమంగా తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు నిపుణులు. గత వారం రోజులుగా ఏపీలో 38 డిగ్రీల వరకు చాలాచోట్ల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇకనుంచి క్రమంగా ఉష్ణంత్ర తగ్గి వాతావరణం చల్లబడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

## ఏయూ ఇంజనీరింగ్ కళాశాలతో బిఐఎస్ అవగాహన

సదస్సులు, వర్క్‌షాప్‌లు, సింపోజియాలను నిర్వహించడం, రీసెర్చ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలలో కలసి పనిచేస్తారు. భవిష్యత్తులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసే దిశగా అవగాహన ఒప్పందంలో నిర్ణయం తీసుకున్నారు. స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాలు, విద్యా సంబంధ తరగతులను సంయుక్తంగా నిర్వహిస్తారు.

## ఘనంగా 'శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు'

లక్ష్మి పూజలో 122 మంది భక్తులకు పూజలు చేయుంచుట జరిగినది. కావణ మాసం నెలరోజులు (అనగా 17-08-2023 నుండి తేది: 15-09-2023) జరిగి ఈ శ్రావణ లక్ష్మీ పూజలు అవసరముగు పూజా సామగ్రి అంతయు దేవస్థానం వారి సమకూర్చేదరు ఈ ప్రత్యేక పూజా రుసుము రూ. 400/-లు పూజ అనంతరం ఉభయదారలకు శేషవస్థంగా కండువా, జాకెట్టు ముక్క, రాగి స్టాండు యంత్రం మరియు ప్రసారంగా అవ్వబడును. కావున భక్తులు పవిత్ర శ్రావణమాసంలో అమ్మవారిని పూజించి, దర్శించి తరించవలసినదిగా కోరారు.

ఈ శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు శ్రావణమాసం నెల రోజులు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి గం 10:30 ని.. వరకు మరియు గురు మరియు శుక్రవారంలలో ఉ. గం.. 08.00 నిమిషాల నుండి 9.00 ఒక బ్యాచ్ మరియు ఉ.9.30 నిమిషాల నుండి 10.30 నిమిషాల వరకు రెండవ బ్యాచ్ జరుగును.

పరోక్షముగా పూజ చేయించుకోదలచిన కోడ్ భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

06081001006691, IFSC కోడ్ LBINOBD GOBTకు జమచేస్తూ వారి యొక్క పేరు, గోత్రం మరియు అడ్రసు వివరములు 8985515983 మొబైల్ ఎం.కు వాట్సాప్ పంపవలెను. ఆన్ లైన్ సేవలు/పూజలు టిక్కెట్లు aptemples ap.gov.in website ద్వారా లభించును. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారిణి శిరీష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె.సింహాదరం, ధర్మకర్తలు బొదిలపాటి సత్య రూపవాణి, బి. అనుదాం. స్త్రీ ఎస్.సతీష్ .ఎస్.ఎస్.ఎస్, సుబ్రహ్మణ్యం, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ.ఏ.వి. రామకృష్ణ రావు, జి.ప్రకాస్. కార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్.వి. రమణ, ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారిపై తిరుమలేశ్వర రావు, వేదపండితులు, అర్చకులు పిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 18-08-2023


## ఏడు చేపల కథకు ఆధ్యాత్మిక వివరణ

రాజుగారు అంటే మనిషి.

ఆయనకు ఏడుగురు కొడుకులు అంటే మనిషిలోని సప్తధాతువులు.

కొడుకులు వేటకు వెళ్ళడమూ అంటే మనిషి జీవితాన్ని కొనసాగించడం.

జీవితమే ఒక వేట. వేటే ఒక జీవితం.

రాజ కుమారులు వేటాడిన ఏడు చేపలు అంటే.

మనిషికి ఉండే అరిషడ్ వర్గాలు ( అనగా 6 )

1.కామ 2.క్రోధ 3.లోభ 4.మోహ 5.మద 6.మాత్సర్యాలు.

వీటన్నింటిని మనిషి సాధన చేసి ఎండగట్టవచ్చు. అంటే పూర్తిగా నియంత్రించవచ్చు.

అందుకే కథలో ఆరు చేపలను ఎండగట్టినట్టు చెప్పారు.

రాజుగారి కొడుకులు ఎండబెట్టిన ఏడు చేపల్లో ఒక చేప ఎండలేదు.

ఏమిటా చేప. అది మనస్సు.

దీన్ని జయించడం చాలా కష్టం.

ఎంత ప్రయత్నించినా అది ఎండదు.

మనస్సు అంటే ఏమిటి?

మనస్సు అంటే సంకల్ప వికల్పాలు

ఒకటి తీరుతుంటే మరొకటి మొలుచుకొస్తుంది.

మొలిచే కోరికలను తీర్చుకుంటూ పోతుంటే జీవితకాలం చాలదు.

కోరికలన్నింటిని జయించేసి మోక్షానికి వెళ్ళిపోవాలని ప్రతి ఒక్కరూ ఆరాటపడుతుంటారు.

మోక్షానికి వెళ్ళాలనుకోవడం కూడా ఒక కోరికే.

ఆ కోరికను ఎండగడితే తప్ప మోక్షం రాదు.

ఈ చేప ఎండకుండా అడ్డు తగులుతున్నది ఏది? గడ్డిమేటు.

గడ్డిమేటు అంటే ఏమిటి?

కుప్పపోసిన అజ్ఞానం.

గడ్డిమేటులా పేరుకుపోయిన అజ్ఞానాన్ని తొలగించా లంటే ఎలా?

మామూలు గడ్డికుప్ప అయితే గడ్డిపరకలను పట్టి లాగీ, పీకి ఒకనాటికి ఖాళీ చేయవచ్చు.

కానీ అజ్ఞానం అలాంటిది కాదు. జ్ఞానాదాయకమైన మాటలు ఎంత చెప్పినా, ఎన్ని చెప్పినా, ఎన్నిసార్లు చెప్పినా మనం చేత్తో గడ్డిపరకలను లాగినట్టే?

ఆ కుప్ప తరిగేది కాదు, తగ్గేది కాదు.

దాన్ని ఎంత ప్రయత్నించినా తగ్గించడం కష్టం.

మరి అది పోవాలంటే ఏం చేయాలి?

ఆవు వచ్చి మేయాలి.

ఆవు ఎక్కడి నుంచి రావాలి. అసలు ఆవు అంటే ఏమిటి?లి

ఆవు అంటే జ్ఞానం.

జ్ఞానం అనే ఆవు దొడ్లో ఎగబడి మేస్తే అజ్ఞానం అనే గడ్డికుప్ప ఒకనాటికి అంతరించి పోతుంది.

లేదూ... జ్ఞానాన్ని అగ్నికణంగా మార్చి గడ్డిమేటు మీద వేస్తే కాలి బూడిదవుతుంది.

అందుకే భగవద్గీతలో మన కర్మలు, వాటి ఫలితాలు జ్ఞానాగ్నిలో దగ్ధమైపోవాలని చెబుతాడు కృష్ణుడు (జ్ఞానాగ్నిదగ్ధకర్మాణాం)

జ్ఞానాన్ని అగ్నిగా మలుచుకోగలిగిన వాడు సిద్ధపురుషుడు, యోగ పురుషుడు మాత్రమే.

ఈ గోవును ఎవ్వరు మేపాలి.

గొల్లవాడు మేపాలి. గొల్లవాడు అంటే ఎవరు?

సమర్థ సద్గురుడు, జగద్గురుడు.

జ్ఞానరూపమైన భగవద్గీతను లోకానికి ప్రసాదించిన కృష్ణుడు గొల్లవాడే కదా??

అర్జునుడు అనే దూడను అడ్డు పెట్టుకుని వేదం అనే ఆవు పాలు పిండి జ్ఞానరూపంగా మనందరికి ధారపోశాడు.

ఇంత గొప్పపని చేయవలసిన ఈ గొల్లవాడు ఆ పని చేయలేదు.

ఏమిరా నాయనా?? ఆవును ఎందుకు మేపలేదు అని అడిగితే అమ్మ అన్నం పెట్టలేదు అన్నాడు.

ఇంతకీ ఆ గొల్లవాడికి అన్నం పెట్టాల్సిన అమ్మ ఎవరు?

అమ్మల గన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ చాల పెద్దమ్మ... ఆమెనే ఈ లోకం జగన్మాత అని కీర్తిస్తుంది.

ఈ జగన్మాత అన్నం పెట్టక పోవడం వల్ల గొల్లవాడి ఆకలి తీరలేదు.

ఓ జగన్మాతా ఈ గొల్లవాడికి ఎందుకు అన్నం పెట్టలేదమ్మా అంటే ఆవిడ పిల్లవాడు ఏడ్చాడు అంది.

ఇంతకి ఆ పిల్లవాడు ఎవరు?ఆర్తితో దైవానుగ్రహం కోసం అలమటించేవాడు.

ఈ పిల్లవాడు ఎందుకు ఏడుస్తున్నాడు?

వాడికి చీమ కుట్టింది. ఎక్కడిది చీమా?దానికి ఇంకోపేరే సంసారం.

సంసారం అనే చీమ కుట్టినందుకు ఆ పిల్లవాడు ఏడుస్తున్నాడు.

ఆవులను మేపడానికి వచ్చే గొల్లవాడికన్నా ఆర్తితో దైవానుగ్రహం కోసం ఏడ్చే పిల్లవాడే ముఖ్యం కనుక ఆ పిల్ల వాడినే చూసుకుంది. మరి గొల్లవాడు అమ్మ అన్నం పెట్టక పోవడం వలన తన విధిని నిలిపి వేసాడా? లేదు.అమ్మ ద్వారా తన పనిలో భాగమైన శిష్ట రక్షణను చేసుకున్నాడు.

చీమకుట్టినందుకు కథలో పిల్లవాడు ఏడ్చినట్టే సంసార బాధలు, ప్రపంచ బాధలు భరించలేక మనం కూడా ఏడుస్తున్నాం, మనల్ని ఈ బాధలే చీమలై కుడుతున్నాయి.

చీమలు పుట్టలోనే ఉంటాయి. ఏమిటీ ఈ పుట్ట?

మనిషికి ఉండే సంసారం ఒక పుట్ట.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

1) ప్రకటన నం. eT-East-WAT-25-2023, తేది: 03.08.2023

పని పేరు: వాల్తేరు విభాగం యొక్క సీనియర్ డివిజనల్ ఇంజనీర్/తూర్పు / వాల్తేరు క్రింద RV లైన్‌పై దొంకినవలస - గజపతి నగరం (అప్‌లైన్) మధ్యన PQRS మిషన్‌తో 16.741 TR KMS పొడవుకు 24 T ఆక్సేల్ లోడ్ కొరకు ప్రత్యేక పిఎస్‌సి స్లీపర్లతో 60KG PSC స్లీపర్ల యొక్క స్లీపర్ పునరుద్ధరణ (ప్రాథమిక) ద్వారా.

సుమారు పని ధర: 2,29,39,144.85, బయానా రూ. 2,64,700.00

2) ప్రకటన నం. eT-East-WAT-26-2023, తేది: 03.08.2023

పని పేరు: సీనియర్ డివిజనల్ ఇంజనీర్ /తూర్పు / వాల్తేరు క్రింద IRPWM నిబంధనల ప్రకారం రుతపవన, శీతా మరియు వేసవి కాలాలలో ట్రాక్‌పై రైల్ ఫ్రాక్చర్లను / వెల్డ్ ఫెల్యూర్‌లను గమనించడం, వాష్ అవుట్‌లు, ల్యాండ్ స్లైడ్‌లు సబోటేజ్ వగైరాగా పెట్రోలింగ్ విధుల కొరకు అవుట్ సోర్సింగ్‌గా పెట్రోల్ మ్యాన్

సుమారు పని ధర: 1,07,38,227.30, బయానా రూ. 2,03,700.00

పని పూర్తి చేయు కాలం : 12 (పన్నెండు) నెలలు, (రెండు టెండర్ల కొరకు )

టెండరు ముగింపు తేది : 29.08.2023 (రెండు టెండర్ల కొరకు) & సమయం 15.00 గం.లకు (క్రసం.1 కొరకు ) 13.30 గం.లకు (క్రసం.2 కొరకు)

సంస్థ లెటర్ హెడ్‌పై దాఖలు చేయబడినప్పటికీ, సకాలంలో అందినప్పటికీ కూడా సదరు టెండర్లపై తపాలా/కొరియర్/ఫ్యాక్స్ లేదా స్వయంగా ఎటువంటి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు చెల్లనివిగా పరిగణించబడును మరియు ఎటువంటి పరిశీలన లేకుండా తిరస్కరించబడును.

పై ఇ-టెండరు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లు కలుపుకుని పూర్తి సమాచారం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లో లభిస్తుంది.

గమనిక: కాగోరు టెండరుదారులు ఈ టెండరు కొరకు జారీ చేయబడినట్టి ఏవేని సవరణలు/మార్పులు గమనించుటకు టెండరు ముగింపు తేదీనకు ముందు 15 (పదిహేను) రోజులు వెబ్‌సైట్‌ను తిరిగి దర్శించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (Engg.)/ వాల్తేరు

PR-457/O/23-24


## బాల్య వివాహాలు జరగకుండా కఠిన చర్యలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో బాల్య వివాహాలు చేయకుండా అందరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో బాల్య వివాహాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 31 అమలపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన బాలల హక్కుల కమిషన్ మెంబర్ గొండు సీతారాంతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహం జరిగినట్లు తెలిసిన వెంటనే పోలీసులకు రిపోర్ట్ ఇవ్వాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడి, డిఆర్‌డిఎకి చెందిన వీఆర్పీ గ్రామ సచివాలయ మహిళా పోలీస్ బాల్య వివాహాల్పై నిఘా పెట్టాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి ఎంఈఓల ద్వారా పాఠశాలల్లో బాలబాలికలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాభ్యుదయ శాఖ స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో చర్చించాలన్నారు. గ్రామ మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం ఆపలేకపోయినట్లైతే సంబంధిత అధికారులపై చర్య తీసుకోక తప్పదు అన్నారు. రెవిన్యూ పోలీస్ డిఆర్‌డిఏ ఐసిడిఎస్ లేబర్ శాఖల అధికారులు సమన్వయం తో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల న్నారు.

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం మాట్లాడుతూ ఎటువంటి రాజకీయ ఒత్తిడిలకు తలవంచ వలసిన పని లేదన్నారు. పోలీసులకి ఫిర్యాదు చేసి వెళ్లాలన్నారు. కమిటీ వారు ఎక్కడైనా ఉదాసీనంగా వ్యవహరించినట్లు తెలిసినట్లయితే కఠిన చర్యలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్, అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరాం, డాక్టర్ హేమంత్, డిపిఓ శిరీష రాణి, డి.ఎస్.డబ్ల్యూ.ఎస్ స్పెషల్ ఆఫీసర్ మంజు లవాణి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంత లక్ష్మి, డీఈవో మహా లక్ష్మమ్మ, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నోరు తెరిచిన బోరుబావి - కళ్లు మూసుకున్న యంత్రాంగం



**ఏలూరు:** బోరు బావులు ఎందరో పసి పిల్లల ప్రాణాలు బలితీసుకున్నాయి. బిడ్డల్ని కోల్పోయిన తల్లిదండ్రులు ఇప్పటికీ మనోవేదన అనుభవిస్తున్నారు. నీళ్ల కోసం తవ్వి వదిలివేయడంతో ఆడుకుంటున్న చిన్నారులు బోరు బావుల్లో పడిపోతున్న సంఘటనలు ఆందోళనకరంగా మారాయి. అడుగుల లోతులో ఊపిరి ఆడక బాధిత చిన్నారులు అనుభవించే నరకం వర్ణనాతీతం. తమ బిడ్డ సజీవంగా బయటకు రావాలని ఆ తల్లిదండ్రులు పడే ఆవేదన చెప్పలేనిది. బోరు బావుల్లో పడి ఎందరో పసి పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే నిరుపయోగంగా ఉన్న వీటిని పూడ్చాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే క్షేత్రస్థాయిలో ఇవి ఇంకా కనిపిస్తూనే ఉన్నాయి. చిన్నారులు వీటిలో పడిన సందర్భంలో యంత్రాంగం ఎన్నో ప్రయత్నాలు చేసి వారిని బయటకు తీసే ప్రయత్నం చేస్తుంది. అయితే వీటిని పూడ్చేందుకు మాత్రం ఎవరూ ముందుకు రావడంలేదు. కళ్లెదుటే ప్రమాదం జరిగే వరకు బోరు బావుల యజమానులు కళ్లు తెరవడం లేదు. చట్టాలు ఉన్నా నిర్లక్షం వల్ల తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బావులను పుడ్చకుండా వదిలేయడం ప్రమాదానికి కారణంగా కనిపిస్తోంది.

పొలాల దగ్గర, ఇళ్ళ దగ్గర నీటి కోసం బోర్లు వేయడం సాధారణం. కొన్ని బోర్లకు నీరు పడదు. ఇలా నీరు పడని బోరు బావిని వెంటనే పూడ్చి వేయాలి. అది కూడా సైంటిఫిక్ పద్దతిలో జరగాలి. అయితే నీరు పడదు అనే సంగతి తెలియగానే చాలా మంది బోర్లను పుడ్చకుండా వదిలేస్తున్నారు. దీంతో బోరు బావులు డేంజరెస్‌గా మారుతున్నాయి. బోర్లు వేసిన తర్వాత నీళ్ల పడకపోతే కేసింగ్ తీసేసి వాటిని రాళ్ళ, మట్టితో పూర్తిగా పూడ్చి వేయాలి. మొదట నీళ్లు పడకపోయినా తర్వాత వర్షాలు కురిసి నీళ్లు పడకపోతాయా అన్న ఆశతో చాలా మంది కేసింగ్‌లు తీసేయడం లేదు. వాటిపై కవర్, రాళ్లు పెట్టీ ఉంచుతున్నారు. తర్వాత వాటి విషయం మర్చిపోతున్నారు. ఈ సమయంలో దొంగలు కేసింగ్ చోరీ చేసి గోతులు అలాగే వదిలేసిన సందర్భాలు ఉన్నాయి. అలా వదిలేసిన గోతులే చివరకు చిన్నారుల ఉసురు తీస్తున్నాయి. చాలా చోట్ల భూమి యజమానుల పిల్లలే ఆడుకుంటూ పూడ్చని బోరు బావుల దగ్గరకు వెళ్ళి అందులో పడి మృత్యువాత పడుతున్నారు.

## 18 అంగన్వాడీ పోస్టుల భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజక వర్గ ఫరిధిలో గల అనంతగిరి, అరకు, దుంబ్రిగుడ, పెదబయలు, ముంచింగి పుట్టు మండలాలలో ఖాళీగా ఉన్న 18 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి అర్హుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు 2023 ఆగష్టు 18 నుండి 25వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారికి నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్త, ఆయా, మినీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేయదలచిన మహిళలు తప్పనిసరిగా పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, ప్రధానంగా స్థానికంగా నివాసం కలిగి ఉండాలని, వివాహిత స్త్రీ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. 2023 జూలై 1 నాటికి అభ్యర్థులు 21 సంవత్సరములు పూర్తి చేసుకొని, 35 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. 21 సంవత్సరాల వయస్సు ఉన్న అభ్యర్థులు లభించని పక్షంలో 18 సంవత్సరాలు పూర్తయిన వారి దరఖాస్తులు పరిశీలించ బడతాయని, అయితే కేవలం ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు కేటాయించిన కేంద్రాలకే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఎంపికలో పదవ తరగతి ఉత్తీర్ణత 50 మార్కులు, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులకు ఐదు మార్కులు, వితంతువులకు ఐదు మార్కులు, మైనర్ పిల్లలు కలిగి ఉన్న వితంతువులకు ఐదు మార్కులు, పూర్తి అనాధ, క్రెచ్, హోమ్, ప్రభుత్వ సంస్థలలో నివసించు సత్ప్రవర్తన సర్టిఫికెట్ కలిగిన వారికి 10 మార్కులు, అర్హత కలిగిన వికలాంగ వ్యక్తులకు ఐదు మార్కులు, మౌఖిక పరీక్షకు 20 మార్కులు మొత్తం 100 మార్కులకు లెక్కించబడుతుంది అని తెలిపారు. మార్కుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో నియామకాలు జరుగుతాయని, ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, వారి అర్హతలను, మార్కులను పరిశీలించి ఎంపిక చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

## జగనన్న బడుగు వికాసం క్రింద 49 పరిశ్రమలకు ఆమోదం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ తొలి సమావేశం గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులతో కలెక్టర్ పలు అంశాలపై చర్చించి జగనన్న బడుగు వికాసం క్రింద 49 పరిశ్రమలకు ఆమోదం తెలిపారు. ఈ 49 పరిశ్రమలలో అత్యధికంగా సర్విస్ సెక్టార్ నుండి ఎంపిక చేయటం జరిగింది. ఈ పథకం క్రింద లబ్దిదారులకు 45 శాతం సబ్సిడీ ఉంటుంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మారేడుమిల్లి నేచురల్ రబ్బర్ ప్రొడక్ట్ క్లస్టర్‌లో గల 81 పరిశ్రమలు కొనసాగింపుకు కమిటీ ఆమోదం తెలిపింది. అదేవిధంగా కాఫీ క్లస్టర్‌లో ది విశాఖపట్నం చింతపల్లి ట్రైబల్ కాఫీ ప్రొడ్యూసర్స్ మేక్స్ పరిశ్రమపై సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక అందజేయాలని కమిటీ కోరింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్య, చిన్న, సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుపై గిరిజనులలో అవగాహన కల్పించాలని, వారిని పారిశ్రామిక రంగం వైపు ప్రోత్సహించాలని సూచించారు. మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలన్నారు.


ఈ జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ శ్రీవాణిధర్ రామన్, సహాయ సంచాలకులు నవీన్ కుమార్, పార్శ్రామికాభివృద్ధి అధికారి సూర్య ప్రకాష్, కమిటీ సభ్యులైన ఎపిఐఐసి డివిజినల్ జోనల్ మేనేజర్ జయబాబు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్ నందు, డిఆర్డిఏ పిడి వి. మురళి, ఎల్ డి ఎం కే. రవి తేజ, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, మత్స్య అభివృద్ధి అధికారి సీతారామరాజు, స్టేషన్ ఫైర్ అధికారి కే.పి. నాయుడు, మోటారు వాహనాల తనిఖీ అధికారి కే.వాసు, లేబర్ ఆఫీసర్ కే.సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ గేమింగ్లో రోజుకు గంట కంటే తక్కువ, నెలకు రూ.వంద కంటే తక్కువ ఖర్చు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆన్‌లైన్ గేమింగ్లో రోజుకు గంట కంటే తక్కువ, నెలకు రూ. 100 కంటే తక్కువ ఖర్చు చేస్తున్నారని ఇస్యా సెంటర్ డైరెక్టర్ అమ్జద్ అలీ ఖాన్ తెలిపారు. టెక్, పాలసీ థింక్ ట్యాంక్ అయిన ఇస్యా సెంటర్ 'న్యూ-ఏజ్ డిజిటల్ కన్సంప్షన్: ఎ సర్వే ఆఫ్ సోషల్ మీడియా, ఓటీటీ కంటెంట్, ఆన్‌లైన్ గేమింగ్' పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు డిజిటల్ వినోద మార్గాల్లో ఒకటి రియల్ మనీ గేమింగ్ రెండు ఈ-స్పోర్ట్స్ మూడు క్యాజువల్ గేమింగ్‌తో సహా సోషల్ మీడియా, ఓటీటీ ఆన్‌లైన్ గేమింగ్ అన్నారు. ఈ నివేదికను అకడమిక్ వెర్షన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రజత్ శర్మ సహ రచయిత ఐఐఎం-ఏ వర్కింగ్ పేపర్‌లో ప్రచురించారన్నారు. ఐఐఎం అహ్మదాబాద్, డాక్టర్ వికాష్ గౌతమ్ కూడా ఉన్నారన్నారు. ఆన్‌లైన్ గేమింగ్‌లో, వినియోగదారుల సమయం-ఖర్చు లేదా డబ్బు ఖర్చు చేసే డేటాకు మద్దతు ఇవ్వబడదని పేపర్ వివరిస్తుందన్నారు.

ఢిల్లీ ఎన్‌సీఆర్, బెంగళూరు, చెన్నై, ముంబై, కోల్‌కతా, పాట్నా, మైసూరు, లక్నో, జైపూర్, భోపాల్ అనే పది ప్రధాన నగరాల్లో నిర్వహించిన సమగ్ర సర్వే ద్వారా సేకరించిన డేటాను ఈ నివేదిక వెల్లడిస్తుందన్నారు. ఈ సర్వేలో రెండు వేల మంది పాల్గొన్నారన్నారు. 143 మొబైల్ అప్లికేషన్‌లలో విస్తరించి ఉన్న 20.6 లక్షల మంది వినియోగదారుల నుంచి యాప్‌లోని డేటా ద్వారా మరింత మద్దతు లభించిందన్నారు. సోషల్ మీడియాలో అత్యధికంగా రోజుకు 194 నిమిషాలు, ఓటీటీ, ఆన్‌లైన్ గేమింగ్ కోసం ఈ సంఖ్య వరుసగా 44 నిమిషాలు, 46 నిమిషాలుగా ఉందన్నారు. మధ్యస్థ వినియోగదారులు ఆన్‌లైన్ గేమింగ్‌లో నెలకు రూ. 100 కంటే తక్కువ, రోజుకు ఒక గంట కంటే తక్కువ సమయం వెచ్చిస్తున్నారన్నారు. ఓటీటీ కోసం రూ.200-400 మధ్య ఉందన్నారు. ఆన్‌లైన్ గేముల్లో 30 శాతం పెంచడం వల్ల 71 శాతం తగ్గుదల ఏర్పడవచ్చని వినియోగదారులు అంటున్నారని తెలిపారు.

## చంద్రయాన్-3 ఇక వెయ్యాల్సింది ఒక్క అడుగే!




జాబిల్లి వైపు వడివడిగా ఒక్కో దశను దాటుకుంటూ సాగుతోంది చంద్రయాన్-3. ఈ క్రమంలో ఈ రోజు కీలక ముందడుగు పడింది. అంతరిక్ష నౌక నుంచి ల్యాండర్ 'విక్రమ్' విడిపోయింది. ఈ రోజు నుంచి ల్యాండర్ చంద్రుడి చుట్టూ తిరగనుంది. ఈనెల 23న చంద్రుడి దక్షిణ ధృవం ఉపరితలంపై ల్యాండ్ కానుంది. ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ విడిపోయిన విషయాన్ని ట్విట్టర్ ద్వారా ఇస్రో వెల్లడించింది.

"ఎల్ఎం (ల్యాండర్ మాడ్యూల్) విజయవంతంగా ప్రొపల్షన్ మాడ్యూల్ (పీఎం) నుంచి వేరుపడింది. రేపు నిర్వహించే డీబూస్టింగ్ తర్వాత ల్యాండర్ మాడ్యూల్ మెల్లగా తక్కువ కక్ష్యలోకి వెళ్తుంది" అని ఇస్రో తెలిపింది. రేపు సాయంత్రం 4 గంటలకు డీబూస్టింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఇస్రో తెలిపింది.

ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోయిన తర్వాత ల్యాండర్‌ను డీబూస్ట్ (వేగాన్ని తగ్గించే ప్రక్రియ) చేయనున్నారు. పెరిలున్ (చంద్రుడికి అత్యంత దగ్గరి ప్రదేశం)కు 30 కిలోమీటర్లు, అపోలూన్ (చంద్రుడకి దూరంగా ఉన్న ప్రదేశం)కు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలో ల్యాండర్‌ను ప్రవేశపెట్టనున్నారు.

ఈ ఆర్బిట్‌లోకి ల్యాండర్ చేరుకున్న తర్వాత 23వ తేదీన సాఫ్ట్ ల్యాండింగ్‌కు ప్లాన్ చేసినట్లు ఇస్రో తెలిపింది. చంద్రుడి ఉపరితలంపై దిగిన వెంటనే ప్రజ్ఞాన్ రోవర్ ఫొటోను ల్యాండర్ తీస్తుంది. తర్వాత రోవర్ రంగంలోకి దిగి పరిశోధన ప్రారంభిస్తుంది.

## ప్రాధాన్యత భవనాలు, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చెయ్యాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రాధాన్యత భవనాలు, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం ప్రధాన కార్యదర్శి కె.యస్ జవహర్ రెడ్డి విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ అనుబంధ, జగనన్న సురక్ష, జేకేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రాధాన్యత భవనాలు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చెయ్యాలన్నారు. హౌసింగ్ కార్యక్రమం కింద స్టేజ్ కన్వర్షన్‌పై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. జగనన్న హౌసింగ్ లే అవుట్‌లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి పూర్తయిన కాలనీలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అన్నారు. ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసిన చోట సోక్ పిట్స్ నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వేకు సంబంధించి ఫైనల్ ఆర్‌వోఆర్ కింద తహశీల్దార్, జేసీ లాగిన్‌లో పెండింగ్ ఉన్న వాటిని సత్వర పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులు దిశా నిర్దేశం చేసి ప్రాధాన్యత భవనాలు నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. జగనన్న పాల వెల్లువ కింద యూనిట్స్ గ్రౌండ్ చేసిన వివరాలు ఆన్లైన్ వెబ్సైట్‌లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు రీఓపెన్ కాకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా నుండి కలెక్టర్ డా ఏ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వాస్తు ప్రకారం టీవీ, ఫ్రిజ్, సోఫా ఏ దిక్కున పెట్టాలి?




మనం నివసించే ఇల్లు వాస్తు ప్రకారం ఉండాలి. వాస్తు ప్రకారం కట్టని ఇంట్లో పేదరికం ఉంటుంది. అంతే కాకుండా ఇంట్లో ఉంచే ప్రతి వస్తువును వాస్తు ప్రకారం ఉంచాలి. లేదంటే వాస్తు దోషం వల్ల ఇంట్లో అనేక సమస్యలు పెరుగుతాయి. డబ్బు కొరత ఉంటుంది. అంతే కాకుండా ఆ ఇంట్లో ఉండే వారి జీవితంలో ఎలాంటి పురోగతి కనిపించదు.

ఇప్పుడు అందరి ఇళ్లలోనూ టీవీ, ఫ్రిజ్, సోఫా వంటివి ఉన్నాయి. ఈ వస్తువులు ఇంట్లో పెట్టుకోవడానికి చాలా మంది వాస్తు చూడరు. అయితే ఈ వస్తువులను ఇంట్లో వాస్తు ప్రకారం సరైన దిశలో ఉంచాలి. తప్పు దిశలో ఉంచినట్లయితే, అది వాస్తు దోషాన్ని కూడా కలిగిస్తుంది.

సోఫాను ఏ దిశలో ఉంచాలి? మీ ఇంట్లో సోఫా ఉందా? కాబట్టి వాస్తు శాస్త్రం ప్రకారం, సోఫాను దక్షిణ లేదా పశ్చిమ దిశలో ఉంచడం మంచిది. ఇది ఇంట్లో ఆనందం మరియు శ్రేయస్సును తెస్తుంది. అలాగే గృహస్థుల జీవితాల్లో పేదరికం రాదు, లక్ష్మీదేవి కూడా ఇంట్లోనే ఉంటుంది.

టీవీని ఏ దిశలో ఉంచాలి? టీవీ ప్రతి ఒక్కరి ఇంట్లో నిత్యావసర వస్తువు. ఈ టీవీని వాస్తు ప్రకారం ఇంటి తూర్పు గోడపై పెట్టాలి. టీవీని తూర్పు దిశలో ఉంచి చూడటం వల్ల ఇంట్లో పాజిటివ్ ఎనర్జీ వ్యాపిస్తుంది. అలాగే ఇంట్లోని వ్యక్తుల జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం నిలిచి ఉంటాయి. ప్రధానంగా వాస్తు దేవతలు సంతోషిస్తారు.

అందరి ఇళ్లలోనూ టీవీ పక్కనే ఫ్రిజ్ మరో వస్తువు. వాస్తు ప్రకారం, ఫ్రిజ్‌ను ఇంటికి ఈశాన్య దిశలో మాత్రం ఉంచకూడదు. అలాగే ఇంటి గోడలు మరియు మూలల నుండి కనీసం ఒక అడుగు దూరంలో ఉంచండి. ఫ్రిజ్ ఉంచడానికి ఉత్తమ దిశ పశ్చిమం. ఈ దిక్కున ఉంచడం వల్ల ఇంట్లోని వాస్తు దేవతలు సంతోషిస్తారు.

ఇంట్లో ఫ్రిజ్‌ని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలు: ముఖ్యంగా ఇంట్లోని ఏ తలుపు ముందు ఫ్రిజ్ పెట్టకూడదు. ఫ్రిజ్‌ను డోర్ ముందు ఉంచినప్పుడు, అది సానుకూల శక్తి ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. అదేవిధంగా మైక్రోవేవ్, స్టవ్ వంటివి ఫ్రిజ్ దగ్గర పెట్టకూడదు. ఎందుకంటే స్టవ్ ఫైర్ ఎలిమెంట్, ఫ్రిజ్ వాటర్ ఎలిమెంట్. ఈ రెండింటిని ఒకదానికొకటి పక్కన పెట్టడం వల్ల వాస్తు లోపం ఏర్పడి ఇంట్లో అనేక సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ఫ్రిజ్‌ని ఈశాన్య లేదా నైరుతి మూలలో మాత్రం ఉంచవద్దు.

# ఆల్కహాల్ తీసుకునే ముందు ఈ ఆహారాలు తినడం మంచిది



మద్యపానం ఆరోగ్యానికి మంచిది కాదు, మేము మద్యపానాన్ని ప్రోత్సహించడం లేదు. చాలా మంది మద్యం ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసినా తాగుతుంటారు. మితంగా మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం కాదని ఓ అధ్యయన నివేదిక చెబుతోంది.

కానీ అతిగా తాగితే శరీరానికి హాని కలుగుతుంది. ఆల్కహాల్ తాగే ముందు కొన్ని ఆహారాలు తినడం వల్ల ఆల్కహాల్ శరీరాన్ని అధిగమించకుండా నిరోధించవచ్చు.

**గుడ్లు:** ఖాళీ కడుపుతో మద్యం సేవించవద్దు. ఆల్కహాల్ తాగే ముందు గుడ్లు తినడం మంచిది. కడుపు నిండితే ఆల్కహాల్ తీసుకోవడం తగ్గుతుంది. అలాగే ఖాళీ కడుపుతో సేవిస్తే త్వరగా నిండుగా ఉండడంతో పాటు శరీర సమతుల్యత కోల్పోయి మృదువుగా మారుతుంది.

**ఓట్స్:** ఓట్స్ తినడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. ఓట్స్ తినడం వల్ల ఆల్కహాల్ కాలేయాన్ని ప్రభావితం చేయకుండా నిరోధించవచ్చు, కానీ మితంగా మాత్రమే.

**అరటిపండు:** అరటిపండ్లు ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను నివారిస్తాయి. ఆల్కహాల్ తాగడం వల్ల శరీరంలోని నీటిశాతం తగ్గుతుంది మరియు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది, ఇది జరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

**సాల్మన్:** సాల్మన్ చేపలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి, ఇది ఆల్కహాల్ యొక్క ప్రతికూల ప్రభావాలను నివారిస్తుంది. సాల్మన్ చేపలో ప్రోటీన్ అధికంగా ఉంటుంది, ఇది ఆల్కహాల్ శరీరం త్వరగా గ్రహించకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

**పెరుగు:** సాధారణంగా ఆల్కహాల్ తాగేటప్పుడు పెరుగును తినరు, కానీ పెరుగు తీసుకోవడం వల్ల శరీరంపై ఆల్కహాల్ వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను నివారించవచ్చు.

**బెర్రీలు:** మద్యం సేవించే ముందు బెర్రీలు తినాలి. దీంతో శరీరంలో డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు.

**ద్రాక్షపండు:** మద్యం సేవించే ముందు ద్రాక్షపండు తినడం మంచిది. ఇది ఫ్యాటీ లివర్ సమస్యను నివారిస్తుంది.

**పుచ్చకాయ మరియు కీరదోసకాయ:** ఆల్కహాల్ తాగే ముందు పుచ్చకాయ మరియు కీరకాయలను తింటే మంచిది, ఇది శరీరంలో నీటి శాతం మెయింటెయిన్ చేయడానికి సహాయ పడుతుంది. అలాగే శరీరానికి పోషకాలు అందుతాయి.

# 'సూపర్‌ఫుడ్' ఏలకులు



మన వంటగదిలో లభించే మొత్తం మసాలా దినుసులు ఎంతో ప్రయోజనకరమైనవి, వాటి గురించి మీలో చాలా మందికి తెలుసు మరియు కొంతమందికి తెలియకపోవచ్చు. చిన్న ఏలకులు చెప్పడానికి ఒక చిన్న మసాలా కానీ దాని వాసన ఆహారాన్ని చాలా రుచిగా చేస్తుంది. ఏలకులు ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన మసాలా మరియు ఒక వెచ్చని మూలికా రుచి మరియు యూకలిప్టస్, పుదీనా మరియు మిరియాలు మిళితం చేసే సువాసనను కలిగి ఉంటుంది. చిన్న ఏలకులను ఆకుపచ్చ ఏలకులు అని కూడా పిలుస్తారు మరియు సాధారణంగా మనం దీనిని ఖీర్, బిర్యానీ, కూర లేదా టీలో సమృద్ధిగా ఉపయోగిస్తాము.

ఈ సుగంధ మసాలా వంటకాలకు రిఫ్రెష్ రుచిని జోడించ డమే కాకుండా, వాటిని ఒక స్థాయిలో ఆరోగ్యకరమై నదిగా చేస్తుంది. ఏలకులు ఆరోగ్యాన్ని పెంపొందించే ముఖ్యమైన నూనెలను కలిగి ఉంటాయి. అదనంగా, ఇది యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు జీర్ణ ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరు స్తుంది. ఏలకులు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది ఆరోగ్యకరమైన లక్షణాలతో నిండి ఉంది. ఏలకులు కూడా బరువు తగ్గడంలో సహాయపడతాయని తేలింది.

"జీర్ణసంబంధమైన సహాయం, తరచుగా మూత్రవిసర్జన చేయడంలో ప్రయోజనకరమైనది మరియు శరీర కొవ్వును మరింత సమర్థవంతంగా కరిగించడానికి సహాయపడుతుంది." అజీర్ణం, మలబద్ధకం మరియు నీరు నిలుపుదల వంటి పరిస్థితులను నిర్వహించడంలో కూడా సహాయపడుతుంది, ఏలకులు ఒక ముఖ్యమైన బరువు తగ్గించే మసాలా. ఇలాంటి పరిస్థితులను అరికట్టాలంటే రోజూ యాలకుల నీటిని తాగడం ఉత్తమమైన మార్గాలలో ఒకటిగా చెప్పబడింది. మీరు దీన్ని మీ ఆహారంలో ఎందుకు చేర్చుకోవాలి మరియు ఆరోగ్యకరమైన రీతిలో బరువు తగ్గడానికి దీన్ని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం.

"మేము కనుగొన్నది ఏమిటంటే, ఈ చిన్న మసాలా కేలరీలను బర్న్ చేయగలదు మరియు ఆకలి మరియు ఆహార వినియోగాన్ని పెంచేటప్పుడు శరీర బరువును నిర్వహించ గలదు" అని వర్సిటీకి చెందిన ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ లూయిస్ సిస్నెరోస్-జెవాల్స్ చెప్పారు.

బరువు తగ్గడానికి ఏలకుల నీరు. బరువు తగ్గడానికి మరియు బొడ్డు కొవ్వును కరిగించేందుకు ఏలకుల నీరు.

ఎఫెక్టివ్‌గా బరువు తగ్గడానికి ఏలకుల నీటిని అద్భుతమైన పానీయంగా మార్చే కొన్ని కారణాలు ఇక్కడ ఉన్నాయి.

ఏలకులు ఉబ్బరం లేదా అజీర్తిని తగ్గించడంలో సహాయపడే ఒక ప్రసిద్ధ మసాలా. ఇది యాక్టివ్ కంఫాను కలిగి ఉంటుంది, ఇది బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది, గట్ ఫ్లోరాను మరింత సమతుల్యం చేస్తుంది. ఇది సాధారణ జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది.


ఇందులో మెలటోనిన్ ఉంటుంది, ఇది శరీరంలో కొవ్వును కాల్చే ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

ఏలకుల యొక్క ఉత్తమ ప్రయోజనాలలో ఒకటి, ఇది మూత్రం రూపంలో పేరుకుపోయిన శరీరం నుండి అదనపు నీటిని బయటకు పంపడంలో సహాయపడుతుంది.

చాలా మందికి పొట్ట చుట్టూ అధిక కొవ్వు నిల్వ ఉండడం వల్ల వారికి వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఏలకుల నీరు ఆ పొట్ట ఉబ్బినట్లు కత్తిరించడం ద్వారా అదనపు కొవ్వును వదిలించుకోవడానికి సహాయపడుతుంది.

బరువు తగ్గడానికి ఏలకుల నీటిని ఎలా తయారు చేయాలి? మీరు చేయాల్సిందల్లా ఏలకుల పాడ్‌ను చూర్ణం చేసి దాని నుండి గింజలను తీయండి. ఇప్పుడు పాడ్ యొక్క పై తొక్క మరియు గింజలను ఒక గ్లాసు నీటిలో వేసి రాత్రంతా అలాగే ఉంచండి. దాని పూర్తి ప్రయోజనాన్ని పొందడానికి, ఉదయాన్నే దీన్ని త్రాగాలి. మీరు పాడ్స్‌కు బదులుగా యాలకుల పొడిని కూడా ఉపయోగించవచ్చు. బరువు తగ్గడానికి మీరు ఈ పానీయాన్ని ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం మరియు వ్యాయామంతో కలపాలని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

# జుట్టు సమస్యలా? ఆలివ్ ఆయిల్ ఉందిగా!



ఆలివ్ ఆయిల్ లో అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఆలివ్ ఆయిల్‌ను వంటలో వాడినా జుట్టుకు ఉపయోగిం చవచ్చు. చాలా మంది సాధారణ జుట్టు సమస్యలు జుట్టు రాలడం, చుండ్రు మొదలైన వాటితో భాదపడుతున్నారు. జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉండవచ్చు. ఇందులో పేలవమైన జీవనశైలి, రసాయన ఉత్పత్తులను తినడం, ఉపయోగించడం కూడా కారణాలు. అటువంటి పరిస్థితిలో మీరు జుట్టు కోసం కొన్ని సహజ పద్ధతులను కూడా అవలంబించవచ్చు. మీరు జుట్టు కోసం ఆలివ్ నూనెను ఉపయోగిం చవచ్చు. ఇవి సాధారణ సమస్యలను అధిగమిం చడానికి సహాయపడతాయి.

*జుట్టు పోషణ, కండిషనింగ్ కోసం:* ఆలివ్ నూనె గొప్ప మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఇది పొడిబారడాన్ని నివారిస్తుంది. మీ జుట్టుకు సరైన పోషకాహారం, కండిషనింగ్ అందించడానికి అవసరమైన అన్ని అవసరమై న పోషకాలు ఇందులో ఉన్నాయి.

*మాయిశ్చరైజింగ్ ప్రభావం:* ఆలివ్ ఆయిల్ మీ తలపై చాలా మెత్తగా పొడి ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంది. దీని మాయిశ్చరైజింగ్ ప్రభావం దురదను తగ్గిస్తుంది. పొడిబారడాన్ని అధిగమిస్తుంది. ఇది చుండ్రుతో పోరాడుతుంది. అడ్డుపడే హెయిర్ ఫోలికల్స్‌ను తెరుస్తుంది. అడ్డుపడే ఫోలికల్స్, చుండ్రు జుట్టు రాలడానికి ప్రధాన కారకాల్లో ఒకటి. జుట్టు రాలడం సమస్యను తగ్గించడానికి మీరు ఆలివ్ నూనెను ఉపయోగించవచ్చు.

*జుట్టు రాలడం తగ్గుతుంది:* జుట్టు రాలడం వెనుక ప్రధాన కారణాలలో ఒకటి డైహైడ్రో టెస్టోస్టెరాన్ అనే హార్మోన్ ఉత్పత్తి. ఇది హెయిర్ ఫోలికల్స్‌పై దాడి చేసి, జుట్టును బలహీనపరుస్తుంది. ఆలివ్ ఆయిల్ ఈ హార్మోన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది, ఇది జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

*ఇది జుట్టు దెబ్బతడాన్ని ఆపుతుంది:* ఆలివ్ నూనెలో యాంటీఆక్సిడెంట్స్ ఉన్నాయి. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. ఇది జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. దెబ్బతినకుం డా నిరోధిస్తుంది. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని ఆలివ్ నూనెతో నివారించవచ్చు.

*జుట్టు చిట్లిపోవడాన్ని తగ్గిస్తుంది:* ఆలివ్ ఆయిల్ మీ జుట్టు చివర్లలో చిట్లిపోకుండా నిరోధి స్తుంది. జుట్టు మందంగా మారుతుంది. జుట్టుతో పాటు, ఇది కండిషనింగ్ ప్రభావాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇందు లో ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు చిట్లిపోకుండా పొడిబార డాన్ని దూరంగా ఉంచుతాయి.

# డయాబెటిక్స్ మినహాయించవలసిన ఆహారాలు



నేడు మనం అనుసరిస్తున్న జీవనశైలితో మధుమేహం మామూలే కాదు, వ్యాధి రోజు రోజుకూ పెరుగుతోంది. అధిక రక్త చక్కెర స్థాయిలు గుండెపోటు, స్ట్రోక్, మూత్రపిండాల వ్యాధి లేదా అనేక ఇతర తీవ్రమైన అనారోగ్యాల ప్రమాదాన్ని పెంచుతాయి. మధుమేహం పూర్తిగా నయం కాదు, కానీ సరైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా దీనిని నియంత్రించవచ్చు.

డయాబెటిక్ పేషెంట్లు తినేవాటిలో, త్రాగే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. స్వీట్లను తగ్గించడమే కాదు, మీరు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకునే ప్రతి ఆహారం గురించి అవగాహన ఉండాలి.

**వైట్ గ్రెయిన్:** వైట్ బ్రెడ్, పాస్తా మరియు బియ్యం శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్‌లకు ఉదాహరణలు. ప్రాసెసింగ్ సమయంలో ఫైబర్స్ తొలగించబడతాయి. ఫలితంగా, ఈ ఆహారాలు మీ రక్తంలో చక్కెర స్థాయిలను నేరుగా ప్రభావితం చేస్తాయి.

**రుచిగల పెరుగు:** సాధారణ పెరుగు మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది. కానీ పెరుగులోని వివిధ రుచులు అస్సలు ఆరోగ్యకరమైనవి కావు. సువాసనగల పెరుగులను సాధారణంగా కొవ్వు లేని లేదా తక్కువ కొవ్వు పాలతో తయారు చేస్తారు మరియు కార్బోహైడ్రేట్లు, చక్కెరలు అధికంగా ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.

**తీపి పానీయాలు:** చక్కెర పానీయాలు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఈ రకమైన పానీయాలలో అదనపు చక్కెర ఉంటుంది, అలాగే ప్రోటీన్, కొవ్వు లేదా ఫైబర్ ఉండదు.

**బంగాళదుంపలు:** బంగాళదుంపలు ఎక్కువగా తినడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. బంగాళదుంపలు అధిక GI వర్గానికి చెందినవి. సోడా డబ్బా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచినట్లే, ఒక కప్పు బంగాళదుంపలు కూడా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.

**తీపి అల్పాహారం తృణధాన్యాలు:** మధుమేహ వ్యాధిగ్రస్తులు అల్పాహారంగా స్వీట్లు తినకూడ దు. చాలా తృణధాన్యాలు ఎక్కువగా ప్రాసెస్ చేయబడతాయి మరియు చాలా కార్బోహైడ్రేట్ల ను కలిగి ఉంటాయి, ఇవి నేరుగా చక్కెరగా మారుతాయి.

**పండ్లు:** అత్తిపండ్లు, ద్రాక్ష, మామిడి, చెర్రీస్ మరియు అరటిపండ్లు కార్బోహైడ్రేట్లు మరియు ఫ్రక్టోజ్ అని పిలువబడే సహజ చక్కెరలను కలిగి ఉంటాయి, ఈ పండ్లు త్వరగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఈ పండ్లు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఖచ్చితంగా మంచివి కావు. కాబట్టి వీటిని తక్కువగా తినడం లేదా తినకపోవడమే మంచిది.

**వోట్ మిల్క్:** ఓట్ మిల్క్‌లో మాల్టోస్ అనే నిర్దిష్ట రకం చక్కెర ఉంటుంది, ఇది అధిక గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇతర రకాల కార్బోహైడ్రేట్ల మాదిరిగా కాకుండా, మాల్టోస్ రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది.

# దానిమ్మ : పండే కాదు ఆకులోనూ పోషకాలు మెండే



దానిమ్మ పండు పోషకాలు మెండు. దానిమ్మ పండుతింటే ఆరోగ్యానికి మేలు అన్న సంగతి తెలిసిందే. దానిమ్మ తింటే అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే దానిమ్మ పండు మాత్రమే కాదు ఆకులు, బెరడు కూడా అనేక వ్యాధ్యులను నివారిస్తుంది. దాడిమీ పత్రి అంటూ వినాయక చవితి రోజున గణపతిని పూజిస్తాం. ఈ ఆకు పత్రి పూజా క్రమంలో పన్నెండవది. ఇక దానిమ్మ పండులాగే ఆకు కూడా ఎరుపు రంగులో చిన్నగా, గుండ్రంగా ఉంటుంది. ఈ ఆకు పసరు వాసన వస్తుంది. ఈ పత్రి విశిష్టత ఆయుర్వేదంలో చెప్పబడింది. దానిమ్మ ఆకులతో ఏయే ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చో తెలుసుకుందాం.

ఆయుర్వేదంలో దానిమ్మ అకుని కుష్టు వ్యాధి, చర్మ రోగాల నివారణకు ఉపయోగిస్తారు. దానిమ్మ ఆకులను కషాయంగా చేసుకుని రోజుకు రెండు సార్లు తాగితే సీజనల్ దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

నిద్ర లేమి వారికి దివ్య ఔషధం దానిమ్మ ఆకుల పేస్ట్ తో చేసిన కాషాయం. మూడు వంతుల నీటిలో దానిమ్మ ఆకుల పేస్ట్ ని వేసి ఆ నీరు అర వంతు వచ్చే వరకూ మరిగించి ఈ నీటిని రోజూ రాత్రి నిద్ర పోయేముందు తాగితే సుఖ నిద్ర మీ సొంతం.

గజ్జి, తామర వంటి స్కిన్ సంబంధ వ్యాధులతో ఇబ్బంది పడుతుంటే దానిమ్మ ఆకుల పేస్ట్‌ను అప్లై చేస్తే నయం అవుతుంది. అంతేకాదు శరీరం మీద ఉన్న పుండ్లు, గాయాలు త్వరగా తగ్గుతాయి.

చెవి నొప్పి, ఇన్ఫెక్షన్‌తో ఇబ్బంది పడేవారు దానిమ్మ ఆకుల రసం తీసుకుని అందులో నువ్వుల నూనె లేదా ఆవ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని రెండు చుక్కలు రెండు చెవుల్లో వేస్తుంటే చెవి నొప్పి, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి.

నోటి సంబంధిత వ్యాధుల నుంచి మంచి ఉపశమనం లభిస్తుంది. నోటి దుర్వాసన, చిగుళ్ల సమస్య, నోటిలో పుండ్లు ఉంటే దానిమ్మ ఆకుల రసాన్ని నీటిలో కలిపి ఆ నీటితో పుక్కిలిస్తుండాలి. దీంతో నోటి సమస్యలు నివారింపబడతాయి.

ముఖంపై మొటిమలు తగ్గడానికి బెస్ట్ చిట్కా దానిమ్మ ఆకుల పేస్ట్. ఈ పేస్ట్‌ను మొటిమలపై రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి. అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, విరేచనాలు వంటి సమస్యలు తరచుగా ఏర్పడుతుంటే దానిమ్మ ఆకుల జ్యూస్ రోజుకు రెండు టి స్పూన్ల మేర తాగవచ్చు.

# గ్యాస్ట్రిక్ సమస్యను పూర్తిగా తగ్గించే పానీయాలు



గ్యాస్, 100లో 95 శాతం మంది ఇదే ప్రాబ్లమ్ తో ఇబ్బంది పడుతున్నారు. గ్యాస్ అని అనిపించ గానే మెడికల్ షాపులో దొరికే ఏవో ట్యాబ్లెట్స్, సిరప్‌లను తీసుకొచ్చి తక్షణ ఉపశమనం పొందు తున్నారు. కానీ గ్యాస్‌ని మాత్రం అంతగా పట్టించు కోవడం లేదు. కానీ ఈ నిర్లక్ష్యమే ఆ తర్వాత ప్రమాదకరంగా తయారై, ప్రాణాల మీదకు తీసుకొ స్తుంది. దీంతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తుంది. అదే మొదట్లోనే జాగ్రత్త పడి ఇంట్లో ఉండే చిన్న చిన్న చిట్కాలను పాటిస్తే గ్యాస్‌కి ఇంక బైబై చెప్పేయ వచ్చు. మరి ఆ చిట్కాలేంటో తెలుసుకోవాల నుకుంటున్నారా.

1. **నిమ్మ సోడా:** నిమ్మకాయకి ఆహారాన్ని అరిగించే శక్తి ఉంది. ఓ గ్లాసు నీటిలో కొద్దిగా బేకింగ్ పౌడర్, నిమ్మరసం కలపాలి. భోజనం చేశాక ఈ నీటిని తాగితే గ్యాస్ సమస్యలు చాలా వరకు తగ్గుతాయి.

2. **జీలకర్ర:** జీలకర్ర ఆహారాన్ని ఈజీగా అరిగిస్తుంది. ఇది జీర్ణశక్తిని పెంచడంలో సహాయ పడుతుంది. రోజూ ఉదయాన్నే పరగడుపున ఓ గ్లాస్ గోరువెచ్చటి నీటిలో జీలకర్ర కలిపి తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. అలాగే ఈ నీటి వల్ల కడుపు ఉబ్బరం కూడా తగ్గుతుంది.

3. **వాము:** గ్యాస్ట్రిక్ సమస్యలను, జీర్ణ వ్యవస్థకి సంబంధించిన సమస్యలను, కడుపు నొప్పిని తగ్గించడంలో వాము బాగా సహాయ పడుతుంది. తరచుగా భోజనం తర్వాత ఓ గ్లాస్ గోరు వెచ్చటి నీటిలో వాము పొడిని కలుపుకుని తాగితే చాలా మంచిది.

4. **ఇంగువ:** ఇంగువ కూడా గ్యాస్, కడుపు ఉబ్బరం సమస్యలను తగ్గించేందుకు బాగా పని చేస్తుంది. ఓ గ్లాస్ గోరువెచ్చటి నీటిలో ఇంగువ పొడిని కలుపుకుని భోజనం తర్వాత తింటే చాలా రిలీఫ్‌గా ఉంటుంది. కానీ దీన్ని ఎక్కువగా తీసుకుంటే గుండెల్లో మంట వస్తుంది.

5. **త్రిఫల చూర్ణం:** చివరిగా త్రిఫల చూర్ణం. ఇది పలు అనారోగ్య సమస్యలకు అద్భుతంగా పని చేస్తుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్ట్రిక్ సమస్యలకు కూడా ఇది అద్భుతంగా పని చేస్తుంది. టేబుల్ స్పూన్ త్రిఫల చూర్ణాన్ని ఓ గ్లాస్ గోరువెచ్చటి నీటిలో కలుపుకుని తాగతే కడుపు సమస్యల నుంచి బయట పడవచ్చు.

# తెలంగాణ సర్కార్‌పై మరోసారి రెచ్చిపోయిన డింపుల్ హయాతి



హైదరాబాద్ : టాలీవుడ్ యంగ్ బ్యూటీ డింపుల్ హయాతి 'ఖిలాడి' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇటీవల తెలంగాణ ట్రాఫిక్ గురించి పలు పోస్టులు చేసి పెద్ద దుమారం రేపింది. అంతే కాకుండా డిసీపీ రాహుల్ హెగ్డే కారును ఢీ కొట్టి ధ్వంసం చేసి వార్తల్లో నిలిచింది.

ఈ ఘటనపై క్రిమినల్ కేసు కూడా నమోదైన విషయం తెలిసిందే. ఈ అమ్మడు నిత్యం సర్కార్‌పై పలు వివాదాస్పద పోస్టులతో రచ్చ చేస్తోంది.

తాజాగా, మరోసారి డింపుల్ హయాతి ఓ ఆసక్తికర పోస్ట్ షేర్ చేసింది. తన ఇన్‌స్టాస్టోరీలో కుక్కలను బంధించి తీసుకెళ్తున్న వీడియో షేర్ చేస్తూ తెలంగాణలో ఇలాగే జరుగుతోంది. ఎవరైనా ఆపండి అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం డింపుల్ మయాతి పోస్ట్ వైరల్‌గా మారింది.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఏపీఎల్ - 2



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైజాగ్ వేదికగా ఏపీఎల్ సీజన్ - 2 వైభవంగా ప్రారంభమైంది. సినీ హీరో యిన్ శ్రీ లీల గౌరవ అతిథిగా హాజరై క్రీడాకారుల్లో ఉత్సా హన్ని నింపారు. అనంతరం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. శరత్ చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీయడం కోసం బిసిసిఐ సహకారంతో ఏపీఎల్ సీజన్ - 2 నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏపీఎల్ నిర్వహణ వల్ల రాష్ట్రానికి చెందిన క్రికెటర్లు జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో ఆడే అవకాశం లభిస్తుందన్నారు.

మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి క్రీడాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్ర అనే పేరుతో అన్ని రకాల క్రీడల్లో గ్రామ స్థాయిలో ప్రతిభ ఉన్న వారిని గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. విడిసీ ఏ అధ్యక్షులు విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ ఏపీఎల్ ద్వారా ఏసీఏ అధ్యక్షులు పి.శరత్ చంద్రా రెడ్డి యువ క్రీడాకారులను ప్రపంచానికి తెలియచేసేందుకు అవకాశం కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి మేయర్ జి. హరి వెంకట కుమారి, ఏపీఎల్ గవెర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ మాంచు పెర్రర్, ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్. గోపీనాథ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రోహిత్ రెడ్డి, ట్రెజరర్ వెంకట చలం, సీఈవో వెంకట శివా రెడ్డి, ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్లు మునిష్ సెహగల్, జి.వి.వి. గోపాల్ రాజు, ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ, ఏమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్ రావ్, కలెక్టర్ ఎ. మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాలో ఎలుగుబంటి సంచారం



**అనంతపురం:** జిల్లాలోని కళ్యాణదుర్గం మండలంలో ఎలుగుబంటి సంచారం కలకలం రేపింది. దురద కుంటలో కూండ్ల రమేష్ వ్యవసాయ పొలంలోని మొక్కజొన్న తోటలో ఎలుగుబంటి సంచరిస్తోంది.

ఇవాళ ఉదయం పొలంలోకి వెళ్లిన కూలీలకు ఎలుగుబంటి కంటబడింది. ఎలుగుబంటిని చూసిన మహిళలు భయాందోళనలతో పరుగులు తీశారు.

అయితే రైతులు చాకచక్యంతో ఎలుగుబంటిని సమీప కొండల్లోకి తరిమారు.

# చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన నీలబాబు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** భారత స్వతంత్ర దినోత్సవ సందర్భంగా విశాఖపట్నం విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును పరవాడ మాజీ జడ్పిటిసి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాదంశెట్టి నీలబాబు నోవోటల్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో 40 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి కార్యకర్తగా శక్తివంతం లేకుండా పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, నా సీనియార్టీని, కాపు సామాజిక వర్గాన్ని పరిగణలో తీసుకుని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని కోరారు.

# శానిటరీ ఇన్స్‌పెక్టర్‌కు గోడి సూచనలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** 41 డివిజన్‌లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆదేశాల మేరకు వైకాపా నాయకులు గోడి వెంకట్ ప్రతి రోజూ పలు వీధుల్లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. డివిజన్‌లో శానిటేషన్ సర్కిల్ 12 పరిధిలో 41 డివిజన్ సచివాలయం, చావాలి వారి వీధి వద్ద గురువారం ఉదయం శానిటరీ ఇన్స్పెక్టర్ వర్మ, సచివాలయం కార్యదర్శులతో మాట్లాడుతూ డివిజన్‌లో శానిటేషన్ పై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.

మురికి కాలువలు శుభ్రం చేయడం లేదు, రోడ్లు శుభ్రం చేయడం లేదు, కొన్ని చోట్ల చెత్త తొలగింపు లేదు అని వారికి ప్రజలు విన్నవించుకున్న విషయాలను తెలియజేశారు. కావున మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. ప్రజల ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని చెప్పారు. కార్యక్రమంలో స్థానికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాలి నడక దారి వెల వెల




**తిరుమల:** తిరుమల శ్రీవారి దర్శనానికి కొండకు నడిచి వచ్చే భక్తుల సంఖ్య తగ్గిపోయింది. క్రూరమృగాల సంచారంతో పాటు టీటీడీ తాజా నిబంధనలతో కాలినడక మార్గాలు వెలవెల బోతున్నాయి. సాధారణంగా తిరుమల శ్రీవారిని నిత్యం 70వేల నుంచి 90వేల వరకు భక్తులు దర్శించుకుంటారు. వీరిలో 30 నుంచి 40శాతం మంది కాలినడకన కొండెక్కుతుంటారు. అలిపిరి మార్గంలో 24 గంటల పాటు తిరుమలకు చేరుకోవచ్చు. శ్రీవారిమెట్టు మార్గంలో ఉదయం 6నుంచి సాయంత్రం 6గంటల వరకే భక్తులను అనుమతిస్తారు. కొవిడ్ తర్వాత అంటే గత ఏప్రిల్ నుంచి అలిపిరి మార్గంలో వచ్చే భక్తులకు 10వేలు, శ్రీవారిమెట్టు మార్గంలో భక్తులకు 5వేల చొప్పున 15వేల దివ్యదర్శన టోకెన్లు జారీ చేస్తున్నారు. టోకెన్లు లేకుండా నడిచే భక్తులను కూడా కలిపితే 22వేల నుంచి 28 వేల వరకు కాలినడక భక్తులు వస్తున్నారు. రద్దీరోజుల్లో ఈ సంఖ్య 30వేల నుంచి 32వేల వరకు చేరుతోంది.

**చిరుతల దాడి నేపథ్యంలో అంక్షలు**

కొద్దిరోజులుగా అలిపిరి కాలినడక మార్గంలో క్రూరమృగాల సంచారం అధికమైంది. జూన్ 22న ఏడోమైలు వద్ద కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన కౌశిక్ అనే నాలుగేళ్ల బాలుడిపై చిరుత దాడి చేసింది. అదృష్టవశాత్తూ ఆ చిన్నారి చిన్నపాటి గాయాలతో సురక్షితంగా బయటపడ్డాడు. తాజాగా గత శుక్రవారం రాత్రి అలిపిరి మార్గంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో నెల్లూరు జిల్లాకు చెందిన ఆరేళ్ల లక్షిత అనే బాలికపై చిరుత దాడిచేసి హతమార్చింది. దీంతో భక్తుల్లో భయాందోళనలు నెలకొన్న క్రమంలో నడక మార్గంలో ప్రయాణంపై టీటీడీ అం?క్షలు విధించింది. అలిపిరి మెట్ల మార్గంలో ఉదయం 5నుంచి రాత్రి 10 గంటల వరకు, 15ఏళ్లలోపు పిల్లలతో వచ్చేవారిని మధ్యాహ్నం 2గంటల వరకు మాత్రమే అనుమతిస్తామని ప్రకటించింది. మరోవైపు శ్రీవారి మెట్టు మార్గంలోనూ ఉదయం 6నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మాత్రమే 15ఏళ్లలోపు పిల్లలున్న వారిని అనుమతిస్తామని స్పష్టంచేసింది. చిరుతలు, ఎలుగుబంట్ల సంచారం అధికంగా ఉన్న గాలిగోపురం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు వందమంది చొప్పున భక్తులను భద్రతా సిబ్బంది సహాయంతో గుంపుగా పంపాలని నిర్ణయించింది. అలిపిరి నడకమార్గంలో వచ్చే భక్తులకు అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో దివ్యదర్శన టోకెన్లు జారీ చేస్తారు. వీటిని నడకమార్గం మధ్యలోని గాలిగోపురం వద్ద స్కాన్ చేసుకోవాలి. టోకెన్ స్కాన్ అయితేనే తిరుమల వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో దివ్యదర్శన క్యూలైన్‌లోకి అనుమతిస్తారు. అయితే చిరుత దాడి నేపథ్యంలో దివ్యదర్శన టోకెన్లు పొందిన భక్తులు రోడ్డుమార్గాన తిరుమలకు చేరుకున్నప్పటికీ అనుమతిస్తామని టీటీడీ ప్రకటించింది. ఈ క్రమంలో చాలామంది భూదేవి కాంప్లెక్స్‌లో టోకెన్లు తీసుకుని బస్సుల్లో, ట్యాక్సీల్లో తిరుమలకు వస్తున్నారు. నడవకపోయినా వీరికి 2గంటల్లోనే దర్శనం పూర్తవుతోంది. మధ్యాహ్నం తర్వాత పిల్లలకు అనుమతి లేకపోవడంతో చిన్నారులతో వచ్చేవారిలో చాలా మంది రోడ్డుమార్గం ద్వారానే తిరుమలకు చేరుకుంటు న్నారు. ఈ క్రమంలో అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గాలు మధ్యాహ్నం తర్వాత బోసిపోతున్నాయి. గతంలో 30వేల నుంచి 32వేల వరకు నడిచి వచ్చే భక్తుల సంఖ్య పులి దాడి, ఆంక్షల నేపథ్యంలో భారీగా తగ్గింది. మంగళవారం 19వేల మంది భక్తులు మాత్రమే కాలినడకన తిరుమలకు వచ్చారు. మరోవైపు కాలినడక భక్తులతో ఆర్టీసీ బస్సులు, టాక్సీలు కిటకిటలాడుతున్నాయి.

# ఆంధ్రప్రదేశ్ జనాభా ఎంత....?

మతాల,కులాల వారీగా జనాభా ఎంత...?

ఆంధ్రప్రదేశ్ మొత్తం జనాభా- 49386799

మతాలవారీగా ఆంధ్రప్రదేశ్ జనాభా..

హిందూ మతానికి చెందిన వారు: 44877784 (90.87%)

ఇస్లాం మతానికి చెందిన వారు: 3615113 (7.32%)

క్రిస్టియన్ మతానికి చెందిన వారు : 681538 (1.38%)

ఇతరులు : 212363 (0.43%)

OC కుల సమూహాల జాబితా మొత్తం శాతం: 39%

BC కుల సమూహాల జాబితా మొత్తం శాతం: 44%

SC & ST కుల సమూహాల జాబితా మొత్తం శాతం: 17%

ఆంధ్రప్రదేశ్‌లోని OC కుల సమూహాల జాబితా మరియు వారి శాతం:

బ్రాహ్మణ 3.0, క్షత్రియ 1.2, కోమటి 2.7, కమ్మ 4.8, రెడ్డి 6.5, కాపు 15.2, వెలమ 3.0. బలిజా 3.0.

ఆంధ్రప్రదేశ్‌లోని %దీజ% కుల సమూహాల జాబితా మరియు వారి శాతం:

బోయా/బెస్తా 0.7, చాకలి 4.2, దేవాంగ 2.1, పద్మశాలి 3, దూదేకుల 0.4, గవర 0.4, గొల్ల 6.3, ఇదిగా 1.0, జంగం 0.4, కమ్మర/ విశ్వ బ్రాహ్మణ 2.1, కుమ్మరి 0.9, కూర్మ 1.3, మున్నూరుకాపు 0.8, మంగలి 1.3, ముత్రాసి 3.3, అమ్మకం 2.9, తెలగ 5.2, ఉప్పర 0.6, వడ్డెర 1.8, ఇతరులు 5.4.

ఆంధ్రప్రదేశ్‌లోని SC & ST కుల సమూహాల జాబితా మరియు వారి శాతం :

మాదిగ 7.3, మాల 9.7.

# ఏపీడబ్ల్యూజె 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం, పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు, కార్యదర్శుల సమక్షంలో 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదర్శ విద్యా సంస్థల వేదికగా ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆదర్శ విద్యాసంస్థల కరస్పండెంట్ రామరాజు, మండల విద్యాశాఖధికారి పి.అప్పారావు పాల్గొని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికల పాత్ర ఎంతో ప్రాముఖ్యత వహిస్తోందన్నారు. సమాజంలో మనపాత్ర ఏమిటో తెలుసుకుని తదనుగుణంగా విద్యార్థులు వ్యవహరించలని జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబెర్ కోరాడ చంద్రరావు అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించడం వల్ల భావితరాలకు ఆదర్శంగా ఉంటారని వారన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు వెలగా లోవ రాజు మాట్లాడుతూ విలేకరులు ఎప్పటికప్పుడు అప్డేట్ అవ్వాలని, మారుతున్న డిజిటల్ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు భూమి రమణ, జ్యోతి రాంబాబు, పెంటయ్య, వార్త ప్రసాద్, విశాలాంధ్ర శ్రీను, రమేష్, నీలి సత్యనారాయణ, గొర్ల శ్రీను, రామకృష్ణ రాజు, కోవిరి వెంకటేశ్వర్లు, కామేష్, హరిబాబు, ముద్దారాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో 150 రోజులుగా 10 రూపాయల భోజనాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వాల్తేర్ రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ వారు ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో 10రూపాయల భోజనాల పంపిణీ కార్యక్రమం 150 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. సి.ఎం.ఎ. జహీర్ అహ్మద్, రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ చైర్మన్ కళ్యాణ్ ఆదిత్య ఎ.వి, సభ్యులు రవి నల్లమోతు, మక్సుద్ అహ్మద్ భోజనాల పంపిణీ చేయడంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు జహీర్ అహ్మద్ మాట్లాడుతూ, రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ వారు దిగ్విజయంగా 150 రోజులు 10 రూపాయల భోజనాలను, ముందుకు వచ్చి అందించినందుకు రౌండ్ టేబుల్ ఇండియా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి ఈ గోషా హాస్పిటల్ లో పేషెంట్లు అటెండర్స్‌కి, ఈ భోజనాలను అందజేయాలని, ఎందుకంటే దూర ప్రాంతాల నుండి వచ్చిన పేషెంట్స్ అటెండర్స్‌కి, భోజనాలను అవసరం చాలా ఉంది, ఈ సేవలో అందరూ భాగస్వామ్యం కావాలని, పలువురు దాతలు ముందుకు వచ్చి భోజనాలను పంపిణీ చేయడంలో సహాయం అందిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రముఖ సంఘ సేవికురాలు 'చెన్నుపాటి విద్య' వర్ధంతి (ఆగస్ట్ 18)



మాజీ పార్లమెంట్ సభ్యురాలు చెన్నుపాటి విద్య . సంఘ సేవికురాలు. ఈమె ప్రముఖ హేతువాది గోపరాజు రామచంద్రరావు గోరా కుమార్తె. ఈమె విజయనగరం లో 1934 జూన్ 5 న జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం లో చదువుకున్నారు. ఈమె చెన్నుపాటి శేషగిరి రావుని1950 లో వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు. 1974 లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి శాసన సభకు కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేయడానికి విద్య అభ్యర్థిత్వం ఖరారు అయ్యింది. కానీ అప్లికేషన్ లో కులం, మతం అనే కాలం లో 'నిల్' అని పెట్టడం తో కాంగ్రెస్ టికెట్ రాలేదు. దీనిపై ఆగ్రహించి ఈ విషయాన్ని ఇందిరాగాంధీ దృష్టికి తీసుకువెళుతూ కులాలు మతాలు అవసరం లేని రోజున ఓ కాంగ్రెస్ కార్యకర్తగా నా సేవలు కావల్సి వచ్చినపుడు, నన్ను పిలవండి... అంతా వరకు నేను ఏ పదవి కోసం, టికెట్ కోసం దరఖాస్తు చేయను అని ఖరాఖండిగా లేఖ వ్రాయగా ఆ లేఖ ఇందిరా గాంధీ పై బలమైన ముద్ర వేసింది. అలా మాటకు కట్టుబడి ఏ అభ్యర్థిత్వానికి దరఖాస్తు పెట్టలేదు. ఐతే 1979 లో ఓ రాత్రి అకస్మాత్తుగా ఇందిరాగాంధీ ఫోన్ చేసి విజయవాడ ఎంపి టిక్కెట్ నీకు ఇచ్చాను విద్య గెట్ రెడీ అని చెప్పాగా మేడం ఎంపి గా నేను ఫిట్ అవుతానా అని సందేహం వెళ్ళబుచ్చింది. ఐ థింక్ యు ఆర్ ది బెస్ట్ ఛాయిస్ అన్న ఇందిరాగాంధీ భరోసా తో పోటీ చేసి జనతా పార్టీ అభ్యర్థి కె.ఎల్.రావు పై చిలుక అధిక్యత తో గెలుపొందారు. ఈమె విజయవాడ లోక్ సభ నియోజకవర్గం నుండి 1980 లో మొదటిసారి గా భారత జాతీయ కాంగ్రెస్ సభ్యురాలిగా 7 వ లోక్ సభ కు ఎన్నుకోబడింది. తర్వాత మరల 1989 లో రెండవ సారి అదే నియోజకవర్గం నుండి లోక్ సభకు ఎన్నుకోబడ్డారు. కొంతకాలం ఆంధ్రప్రదేశ్ ఖో ఖో సమాఖ్య ప్రెసిడెంట్ గా పదవీ భాధ్యతలు నిర్వహించారు. ఈమె 2018 ఆగస్ట్ 18 న విజయవాడ లో మరణించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108

# ఇళ్ల నిర్మాణంపై శుక్రవారం ప్రత్యేకాధికారి సమీక్ష

**విజయనగరం:** నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ ప్రగతిపై జిల్లా ప్రత్యేక అధికారి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి.ఎం.దివాన్ మైదీన్ శుక్రవారం సమీక్షించ నున్నారని గృహనిర్మాణ సంస్థ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వి.శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మితో కలసి కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే సమీక్ష సమావేశంలో గృహనిర్మాణ సంస్థ క్షేత్రస్థాయి అధికారులు, ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ సహాయకులు, వార్డు పరిపాలన సహాయకులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. గృహ నిర్మాణంతో ప్రమేయం కలిగి వున్న డ్వామా, విద్యుత్, గ్రామీణ నీటిసరఫరా, ప్రజారోగ్య ఇంజనీరింగ్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని వెల్లడించారు.

ఈ నెలాఖరులోగా ప్రారంభించనున్న జగనన్న కాలనీల్లో విద్యుత్, తాగునీరు, రోడ్లు తదితర సౌకర్యాల కల్పన తదితర అంశాలపై సమీక్షించడంతో పాటు సమీక్ష అనంతరం ఆ కాలనీలను సందర్శిస్తారని పేర్కొన్నారు. మూడో ఆప్షన్ కింద ఇళ్లనిర్మాణాన్ని చేపట్టిన నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ఆయా ఇళ్ల నిర్మాణంపై సమీక్షిస్తారని చెప్పారు. మూడో ఆప్షన్ కింద నిర్మాణంలో వున్న ఇళ్ల కాలనీలను కూడా సందర్శిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంత ఇళ్ల కాలనీల్లో మంజూరైన ఇంకుడుగుంతల నిర్మాణాన్ని కూడా పరిశీలిస్తారని వెల్లడించారు.

# 44వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె.కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజక వర్గం 44వార్డు 80ఫీట్ రోడ్ రామచంద్రనగర్ వద్ద 2కోట్ల 37లక్షల 94వేలు రూపాయల వ్యయంతోలి రామచంద్రనగర్, అబీద్ నగర్ ప్రాంతాల్లో SW డ్రైన్లు నిర్మాణం మరియు పలు అభివృద్ధి పనుల కోసం 44వార్డు కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శంకు స్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, EE శ్రీనివాస్, AE రమణమ్మ, బాణాల తరుణ్, కాయల రామారావు, రెడ్డి, సీతారాం, రామారావు, పి. గోపి, మహాదాశ్య గోపి, బసీర్, దుర్గ, వెంకటరమణ, గ్రామ పెద్దలు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రామనారాయణంలో శ్రావణమాసం పూజలు ప్రారంభం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం ప్రాంగణంలో శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీ హర్షల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ కలశ స్థాపన, విశేషపూజలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం నీరజవల్లి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## అందరికీ చేరువలో ఆయుర్వేద వైద్య సేవలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రాచీన భారతీయ వైద్య విధానాలలో ఒకటైన ఆయుర్వేదాన్ని ప్రజలకు చేరువ చేసే విధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం కృషిచేస్తోంది. భారతీయ వైద్యవిధానాలలో ప్రముఖమైనవాటిలో ఒకటైన ఆయుర్వేదాన్ని ఉచితంగా ప్రజలకు అందిస్తోంది. గతేడాది డిసెంబర్ 12వ తేదీ నుంచి ఈ సేవలు బీచ్‌రోడ్డులోని ఏయూ యోగా విలేజ్‌లో అందుబాటులోకి వచ్చాయని, కెజిహెచ్‌లో సుదీర్ఘకాలం సేవలందించిన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కె.ఈశ్వర్ కుమార్ ప్రతీ గురువారం ఉచితంగా రోగులను పరీక్షించి, తగిన చికిత్స, ఔషధాలను సూచించడం జరుగుతోంది. ఇప్పటికే 230 మందికిపైగా రోగులు వివిధ ఆరోగ్య సమస్యలతో ఇక్కడకు రావడం జరిగింది. మధుమేహం, రక్తపోటు, స్థూలకాయం వంటి వ్యాధులకు సైతం ఇక్కడ చికిత్స అందిస్తున్నారు. ఇప్పటి వరకు 32 శాతం మంది ఆర్థరైటిస్, స్పాండిలైటిస్ రోగులకు, 20 శాతం మంది జీర్ణకోశ సంబంధ, 16 శాతం మంది చర్మసంబంధ సమస్యలతో, 15 శాతంమంది మానసిక సమస్యలతో ఇక్కడకు చికిత్సకు రావడం జరిగిందని, వీరికి అవసరమైన చికిత్సలు అందించి ఉపశమనం కలిగించామని ఏయూ యోగా కేంద్రం గౌరవ సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్ తెలిపారు.

ఆయుర్వేదంలో పంచకర్మ చికిత్సల సహాయంతో జీవన ప్రమాణాన్ని మెరుగుపరచుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 90 శాతానికి పైగా రోగులకు చికిత్సలు అందించి, ఉపశమనం కలిగించడం జరిగిందన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న జీవీఎంసీ పట్టణ ప్రణాళిక ముఖ్య అధికారి సునీత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ పుణ్యక్షేత్రం ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారిని గురువారం జీవీఎంసీ పట్టణ ప్రణాళిక ముఖ్య అధికారిని వి సునీత అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ బేడ మండపంలో సునీత కు అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని వైసీపీ నాయకులు దాడి జయ వీర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో. కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్. ఏసిపి జనార్ధన్, ఎస్టేట్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనను గెలిపించాలనేదే మా ప్రధాన లక్ష్యం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిని చేయడమే తమ ప్రధాన లక్ష్యమని యలమంచిలి మండల కాపు సంక్షేమ సేన అధ్యక్షులు కొఠారు నరేష్ అన్నారు.ఈ సందర్భంగా గురువారం నాడు ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర కాపు సంక్షేమ సేన అధ్యక్షులు చేగొండి హరి రామజోగయ్య నేతృత్వంలో కాపులు రాజ్యాధికారం సాధించడకోసం ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేయడం కొరకు పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్లే ఆసక్తి ఉన్న వారితో కమిటీలు వేయనున్నట్లు ఆయన తెలిపారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బిఎల్ఏ లను నియమించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని జిల్లా ఓటర్ల ఎన్రోల్మెంట్ అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క ఓటరు జాబితాలో నమోదు కావాలన్నారు. ప్రస్తుతం రూపొందిస్తున్న ఓటర్ల జాబితా స్వచ్ఛంగా, వేగంగా పూర్తి అయ్యేందుకే ప్రతివారం సమీక్ష చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ క్షుణ్ణంగా పరిశీలనతో జాబితా స్వచ్ఛంగా రూపొందించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా కి సంబంధించి పూర్తి సమాచారం జిల్లా అధికారిక వెబ్ సైట్ లో పొందుపరుస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. ఏ వార్డులోనైనా రెండుకుమించి ఓట్లు తొలగింపు చేయవలసి వచ్చినప్పుడు ఈఆర్వో సమక్షంలో జరుగుతుందని చెప్పారు. తమ ఓటు నమోదు చేసుకోవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు. జనాభా ఓటర్ల నిష్పత్తి, స్త్రీ పురుష ఓటర్ల నిష్పత్తి సరిపోయేలా చూడాలన్నారు. అర్హులైన ఓటర్లు తమ పేరును నమోదు చేయించుకునేలా తాసిల్దార్లు డీటీలు కృషి చేయాలన్నారు. ఓట్ల నమోదు లో వాలంటీర్లు పాల్గొనకూడదన్నారు. ఇప్పటివరకు 890 మంది రెండు చోట్ల నమోదు అయినట్లు గుర్తించామని, 1709 వేరొక చోటకి వెళ్లినట్లు, 9460 మంది మరణించినట్లు గుర్తించగా 23,376 మంది వివరాలు సరిదిద్దవలసి ఉందని గుర్తించడమైనన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అనిత, అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరాం, ఎస్డీసీలు ప్రమీల గాంధీ, అనిత, జ్ఞాన వేణి, రామలక్ష్మి వివిధరాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు ఏ సెక్షన్ సూపరెంట్ లక్ష్మీదేవి, డిటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంతోషిమాత అమ్మవారి శ్రావణమాస ఉత్సవా ఏర్పాట్లను పరిశీలించిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెంలో కొలువై ఉన్న శ్రీ సంతోషిమాత అమ్మవారి శ్రావణమాస ఉత్సవాలను ఈ ఏడాది ఘనంగా నిర్వహిస్తామని అనకాపల్లి వైయస్సార్ సీపీ నియోజకవర్గ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. గురువారం ఆయన శ్రీ సంతోషిమాత ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడుతూ సుమారు 48 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయం అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తులు ప్రతి శుక్రవారం. అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృప కటాక్షాలు పొందుతున్నారన్నారు. గత ఏడాదిలాగే ఈసారి కూడ ఈనెల 18వ తేదీన తొలి శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించి శ్రావణమాసం ఉత్సవాలను ఘనంగా ప్రారంభిస్తామన్నారు. అలాగే ఈనెల 25 రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం, 31న రాఖీ పౌర్ణమి, సెప్టెంబరు 1న మూడో శుక్రవారం, 8వ తేదీన నాల్గో శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు జరుగుతాయని వివరించారు. 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అలంకరణ చేస్తున్నారన్నారు. శ్రావణమాసం ప్రతిరోజూ సాయంత్రం ఆలయంలో సంతోషిమాత మహిళా సంఘం, శ్రీ సిద్ధి వినాయక సేవా సంఘం వారిచే భజనలు జరుగుతాయన్నారు. అనకాపల్లి జిల్లా నుంచి భక్తులు, మహిళలు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు విల్లూరి ప్రసాద్, దాడి ఈశ్వరరావు,పి ఎస్ కే నాయుడు, పథకంశెట్టి గోపి, విల్లూరి పరమేశ్వరరావు,మల్ల రామకృష్ణ, మద్దాల భీమేష్, కొణతాల పరదేశి నాయుడు, పెంటకోట కోదండపాణి, దాడి గోపి, రాధా, దాడి శ్రీదేవి, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 25పార్లమెంటు స్థానాల్లో 24 సీట్లు మావే అని ఇండియా టైమ్స్ సర్వే : వాసుపల్లి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాబోయే 2024 పార్లమెంట్ ఎలక్షన్ లో 25పార్లమెంట్ సభ్యులకు గాను 24పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటున్నదని ఇండియా టైమ్స్ సర్వే వెల్లడించని ప్రకారం నేడు విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో జగదాంబ జంక్షన్ లో దివంగత మహానేత & మాజీ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి మనరాష్ట్ర డైనమిక్ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు వైస్సార్సీపీ విశాఖ సిటీ ప్రెసిడెంట్, కోలా గురువులు, దక్షిణ నియోజకవర్గం పరిశీలకులు వీసం రామకృష్ణ, చైర్మలు, జీవీఎంసీ కార్పొరేటర్లు, జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్, వార్డ్ ప్రెసిడెంట్స్, జేసీస్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్ లు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహశారదుల తో పాటు పాల్గొన్నా ఏపీ బీసీ షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ సభిరా బేగం తదితరులు పాల్గొన్నారు.

## 10146 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి నేటికీ భర్తీ చేయకపోవడం అన్యాయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసీపీ అధినేత జగన్ పాదయాత్ర సమయంలో అందరి చల్లని దీవెనలతో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొట్టమొదటిగా ప్రభుత్వంలో ఉన్న ఖాళీ ఉద్యోగాలను 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ఆ హామీలను నిలబెట్టుకోలేకపోయారని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకట్రావు విమర్శించారు. అంతేకాకుండా ప్రతి ఏటా జనవరి 1న తేదీన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రతిపక్ష నాయకుడిగా జగన్ రెడ్డి ఇచ్చిన మొదట హామీ 10 లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులను ఆశల పల్లకి ఎక్కించి నట్టేట ముంచారని విమర్శించారు. ముఖ్యమంత్రి గాని మంత్రులు గాని ఎమ్మెల్యేలు గానీ నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లు నాలుగున్నర సంవత్సరాలు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ జగన్ ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసేసామని నిసిగ్గుగా చెప్పుకుంటున్నారని ముఖ్యంగా లక్షలాది మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్న గ్రూప్ 2 డీఎస్సీ మెగా డీఎస్సీ ఉద్యోగాలు ఊసే లేదని వెంకటరావు అన్నారు. ఇటీవల విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రభుత్వపరంగా నోటిఫికేషన్లు ఇవ్వకపోయినా అదిగో గ్రూప్ 2 ఇదిగో డీఎస్సీ అంటూ నిరుద్యోగులను నమ్మ పలుకుతూ నిరుద్యోగులను మరోసారి మోసం చేస్తూ వీరి మాటలు నమ్మి మరో ఉద్యోగానికి వెళ్లకుండా జగన్ రెడ్డి హామీలను నమ్మి ఇంతకాలం కోచింగ్ తీసుకున్న నిరుద్యోగులు ఎటు కాకుండా నాలుగున్నర సంవత్సరాలు కాలం వృధా చేసుకున్నామని ఆవేదనతో నిరుద్యోగులు ఉన్నారని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం అనవసరంగా సమయం వృధా చేసుకున్నామని ప్రైవేటు ఉద్యోగాల కోసం వెళ్లే పరిస్థితి లేదని తమ గతి ఏమిటని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని వెంకటరావు వ్యాఖ్యానించారు. జగన్ రెడ్డి ప్రభుత్వ బటన్ నొక్కి కార్యక్రమంలో రెండు లక్షల 50 వేలు ఉద్యోగాలు ఇచ్చామని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేసామని 5000 రూపాయలు జీతానికి చట్టబద్ధత ఎక్కడుందని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని, కనీసం దినసరి కూలి స్థాయిలో వేతనం లేకపోయినా వాటిని కూడా ఉద్యోగాలే అన్నట్టు ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇక గత సంవత్సరం ప్రభుత్వం ప్రకటించిన 10146 ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసిన నేటికీ భర్తీ చేయకపోవడం ఈ ప్రభుత్వానికి నిరుద్యోల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని వెంకట్రావు అన్నారు.

## ఉత్తరాంధ్రలో వైసీపీ నేతలు దోపిడీ చేస్తున్నారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలంగాణలో దోపిడీ 'చూశామని, ఇప్పుడు ఉత్తరాంధ్రలో చూస్తున్నామని, ప్రభుత్వ విధ్వంసం వైసీపీ నేతలు భూ కబ్జాలు పెరిగిపోయాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నా ఈ గురువారం నగరంలోని దసపల్లాలో ప్రారంభమైన జనవాణిలో పలువురి నుంచి ఆయన వినతులు స్వీకరించారు. కరోనా సమయంలో ప్రభుత్వ (ప్రైవేటు భూములను వైసీపీ నేతలు బెదిరించి కష్టాలకు పాల్పడినట్టు ఎక్కువ గా వినతులు అందినట్టు పవన్ వెల్లడించారు. అలాగే వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరు గారుస్తుందని, ఆ చట్టాలను అడ్డగోలుగా ప్రత్యర్థి పార్టీలను బెదిరించడానికి ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. విశాఖను రాజధాని చేస్తాను అంటున్న ముఖ్యమంత్రి విశాఖని విషవాయువు రహిత ప్రవేశంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఎల్జీ పాలిమర్స్ బాధితులకు న్యాయం చేయలేనివారు విశాఖకు రాజధాని తీసుకువచ్చి ఏం చేస్తారని నిలదీశారు. జనవాణిలో వచ్చిన ప్రధాన వినతులు

భీమిలీ నియోజకవర్గం, లక్ష్మీపురం మండలం, నారాయణరాజు పేటలోని గ్రామ పంచాయతీలో 600 కుటుంబాలకు చెందిన 450 ఎకరాల ఇనాం భూములపై ఇప్పటికీ రైతులకు హక్కు కల్పించలేదని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు.

## సచివాలయ కన్వీనర్లకు బీమా సదుపాయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సచివాలయ కన్వీనర్లకు పార్టీ తరపున భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ లిశ్రీ కె.కె రాజు వెల్లడించారు. ఈ మేరకు అక్కయ్యపాలెం షాదీఖానా కళ్యాణమండపంలో సచివాలయం కన్వీనర్లుకు బీమా రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ కె.కె రాజు గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు చేసిన అభివృద్ధిని,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విష్కృతంగా తీసుకొనివేల్లి , 2024 ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు గారు,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు చల్లా రజిని,ఈశ్వర రావు, కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి, సారిపిల్లి గోవింద్ ఆళ్ల లీలావతి ,శ్రీనివాసరావు,పెద్దిశెట్టి ఉషశ్రీ,వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కె.వి.యన్ శశికళ,సీనియర్ మహిళా నాయకురాలు పెడాడ రమణి కుమారి,వార్డు అధ్యక్షులు నీలి రవి,పైడి రమణ,కె.పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు, పి.సునీత, జేసీఎస్ మండల కన్వీనర్లు బులుసు జగదీశ్, అమర్ రెడ్డి,మురళి క్రిష్ణ రెడ్డి,డైరెక్టర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు, సచివాలయం కన్వీనర్లు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మనిషి ఒంట్లోని మాంసాన్ని తినేస్తున్న బాక్టీరియాతో అమెరికాలో ముగ్గురి మృతి



అగ్రరాజ్యం అమెరికాలో కొత్త రకం బాక్టీరియా బయటపడింది. మనిషి ఒంట్లోని మాంసాన్ని తినేసే బాక్టీరియా కారణంగా న్యూయార్క్, కనెక్టికట్ లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఉప్పునీటిలో, సముద్ర సంబంధిత ఆహారంలో ఈ బాక్టీరియా ఉంటుందని వైద్యులు తెలిపారు. నిపుణుల వివరాల ప్రకారం కలరా వ్యాధికి కారణమయ్యే బాక్టీరియా కుటుంబానికి చెందిన విబ్రియో వల్నిఫికస్ సముద్ర సంబంధిత ఆహారంలో ఉంటుంది. ఇది మానవ శరీరంలోకి వెళ్లి వారి ప్రాణాలను తీసేస్తోంది. కనెక్టికట్ నగరం ప్రజారోగ్య అధికారి చెప్పిన వివరాల ప్రకారం లాంగ్ ఐలండ్ సౌండ్‌లో వేర్వేరు చోట్ల ఇద్దరు వ్యక్తులు ఈత కొట్టే క్రమంలో ఈ వైరస్ సోకి మరణించారు. మూడో వ్యక్తికి రా ఆయిస్టర్స్‌ను తిన్న తర్వాత జూలైలో ఈ వైరస్ సోకింది. ఈ ముగ్గురి వయసు 60 నుంచి 80 సంవత్సరాల మధ్యలో ఉంటుందన్నారు.

రా ఆయిస్టర్స్‌ను తినడం వల్ల, ఉప్పునీటిలో ఈతకొట్టడం వల్ల జరిగే నష్టాన్ని తెలుసుకోవాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. ఈ బాక్టీరియా న్యూయార్క్ జలాల్లో చేరిందా? మరొక చోట ఉందా? అనే అంశాలపై పరిశోధనలు జరుగుతున్నాయి. విబ్రియో బాక్టీరియా చాలా అరుదైనదని, దురదృష్టవశాత్తూ అది న్యూయార్క్ ప్రాంతానికి వచ్చిందని న్యూయార్క్ గవర్నర్ కేథీ హొచుల్ తెలిపారు. గాయాలైనపుడు సముద్ర జలాలకు దూరంగా ఉండాలని తెలిపారు. విబ్రియో వల్నిఫికస్ అనే బాక్టీరియా కారణంగా చర్మానికి గాయాలవుతాయి. చర్మం పగిలిపోతుంది, అల్సర్లు అవుతాయి. ఈ బాక్టీరియా సోకినపుడు సాధ్యమైనంత త్వరగా చికిత్స పొందాలని వైద్యులు సలహా ఇచ్చారు. లేదంటే ఇది మనిషి ఒంట్లో ఉన్న మాంసాన్ని తినేస్తుందని తెలిపారు.

## రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయ ఆవరణలో రైల్వే పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు! ఈ సందర్భంగా 80 ఏళ్లు పైబడిన పింఛన్‌దారులను సన్మానించారు.

కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేగి నాగేశ్వర్‌రావు, ఎ భాస్కర్‌రావు శివతో పాటు 100 మందికి పైగా పింఛనుదారులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర కీలకమైనది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం శంకరం గ్రామం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే )67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణలు మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలలోని పిల్లలకు నోట్ బుక్స్, చాక్లెట్లను కలెక్టర్ రవి పటాన్ శెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రవి పటాన్ శెట్టి,ఎస్పి మురళీకృష్ణ లు మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని అన్నారు. నిజాయితీగా నిర్భయంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత జర్నలిస్టులకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మద్దాల రాంబాబు,జిల్లా కార్యదర్శి పెంటకోట జోగినాయుడు అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోయిలాడ చంద్రశేఖర్,జిల్లా ఉపాధ్యక్షుడు మల్ల భాస్కరరావు, సీనియర్ జర్నలిస్టు మద్దాల కృష్ణ, అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మోల్లేటి గంగాధర్,కార్యనిర్వహణ కార్యదర్శి ఎల్లపు రమణాజీ, కార్యవర్గ సభ్యులు భీమర శెట్టి గణేష్,కర్రి గంగాధర్ శిల్పరశెట్టి ప్రసాద్ బాబు, బొద్దపు కిరణ్ కుమార్,జనార్ధన్ మణికుమార్ నాయుడు, గ్రామ సర్పంచ్ పసుపులేటి లక్ష్మి రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఐడబ్ల్యూఏ చైర్మన్గా దిలీప్ కుమార్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు (ఏపీఐడబ్ల్యూఏ) చైర్మన్ గా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్లపాటు ఈ పదవి లో దిలీప్ కుమార్ కొనసాగనున్నారు. తనకు ఈ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, జిల్లా మంత్రులకు ఇతర నేతలకు దిలీప్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. దిలీప్ కుమార్కు ఈ పదవి దక్కడం పట్ల వైకాపా శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## ప్రతీ బాల్య వివాహానికి ఎఫ్ఐఆర్ నమోదు చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జరిగే ప్రతీ బాల్య వివాహానికి పోలీసు శాఖ ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి ప్రోత్సాహకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించేలా చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు జి సీతారాం అన్నారు,గురువారం అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కే.వి.మురళీ కృష్ణతో భేటీ అయ్యారు,జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణలో పోలీసు యంత్రాంగం చేపడుతున్న చర్యలుపై వీరు చర్చించారు.

ముఖ్యంగా జిల్లాలో బాల్య వివాహాల నిలుపుదలలో మహిళా సంరక్షణ కార్యదర్శులు కీలక పాత్ర పోషించే విధంగా జి.ఓ.నెంబర్ 31 ని అనుసరించి వారిని సంసిద్ధం చేయాల్సిన ఆవశ్యకతపై ఆరా తీశారు,ప్రతీ వివాహానికి వార్డు సచివాలయాల్లో నమోదు ప్రక్రియ చేసేలా వార్డు,గ్రామ స్థాయిలో చర్యలు చేపడితే బాల్య వివాహాలకు అడ్డు కట్ట ఏ విధంగా వేయొచ్చన్న దానిపైన చర్చించారు ,బాల్య వివాహాల అనర్థాలు,శిక్షలు,జరీమానాలపై అన్ని రాజకీయ పక్షాలు,పౌర సమాజంలో పూర్తి అవగాహన కల్గి ఉండేలా ఎటువంటి చర్యలు ఉపయుక్తం కానున్నాయో సుదీర్ఘంగా చర్చించారు.

అనంతరం కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ బాల్య వివాహాల నిలుపుదలలో పోలీసులు శాతశాతం సహకారం అందిస్తే రాష్ట్రంలో అనకాపల్లి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దొచ్చని అన్నారు,దీనికి అందరి చేయూత అవసరమని అన్నారు.

జిల్లా పోలీసు ఎస్పీ మురళి కృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులతో జిల్లాలో ప్రణాళికా యుతంగా బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దే ప్రయత్నానికి నాంది పలుకుతామని అన్నారు.

## పరిశ్రమల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా పరిశ్రమలు ఏర్పాటుచేసే పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రభుత్వం కల్పించే రాయితీలు, తోడ్పాటును గురించి వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమలకు ప్రభుత్వం తరపున అందించే ఇన్సెంటివ్ లు మంజూరు కొరకు సబ్ కమిటీని ఏర్పాటు చేసి నివేదికను సమర్పించాలన్నారు. ఏపీఐఐసీలో పరవాడ వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు విషయమై అధికారులు పారిశ్రామికవేత్తలు విన్నవించగా కలెక్టర్ ఏపీ ఈపీ డి సి ఎల్ సిఎండి తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అంతకుముందు గత సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలు గూర్చి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ మెంబర్ నదియా, ఏపీఐఐసీ జెడ్. ఎం. త్రినాథ్, డిపిఓ శిరీష రాణి, డి ఆర్ డి ఏ పి డి లక్ష్మీపతి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ ఇ, అగ్నిమాపక శాఖ అధికారి, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక గృహప్రవేశాలకు ఈనెల 21 తేదిలోగా పనులు పూర్తిచేయాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సామర్లకోటలో నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల సామూహిక గృహప్రవేశాలకు గౌరవ ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో ఈనెల 21వ తేదీలోగా పనులను పూర్తిచేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లలో భాగంగా గురువారం సామర్లకోట మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో కలెక్టర్ కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ జి.వీరేశ్వర ప్రసాద్ తదితరులతో కలిసి సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణం, రహదారులు, విద్యుదీకరణ, స్వాగత ద్వారం తదితరాలపై సమీక్షించారు. లక్ష్యాలకు అనుగుణంగా పనుల పూర్తికి తీసుకోవాల్సిన చర్యలకు మార్గ నిర్దేశం చేశారు. పూర్తిస్థాయిలో వనరులు అందుబాటులో ఉన్నందున పనులను పూర్తి చేయాలని సూచించారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లులను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన ప్రతి ఇంటికి మంచినీటి ట్యాప్ కనెక్షన్, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని సూచించారు. చిల్డ్రన్ పార్క్, ప్లాంటేషన్ తదితరాలపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టరు కృతికా శుక్లా ఆదేశించారు. సమావేశం అనంతరం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబుతో కలిసి లేఔట్ ను సందర్శించారు. పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ బి. సుధాకర్ పట్నాయక్‌బీ కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.వి.వి. సత్యనారాయణ, జె. సీతారామారావు, డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి, మెప్మా పీడీ బి. ప్రియంవద, సామర్లకోట మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, కాకినాడ, పెద్దాపురం డి ఎల్ డి వో లు పి. నారాయణమూర్తి, కె.ప్రసాద్ రాజు తదితరులు హాజరయ్యారు.

## వ్యవసాయ భూముల్లో పనులు చేయనివ్వడం లేదు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** , భీమిలి ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు పెదబాబు ఈ భూములు పేద ప్రజల వద్ద నుంచి లాక్కోవడానికి చూస్తున్నారని, అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లినా పట్టించు కోలేదన్నారు. తమ వ్యవసాయ భూముల్లో పనులు చేయనివ్వడం లేదని ఫిర్యాదు చేశారు.

నర్సీపట్నం నియోజకవర్గంలో గొలుగొండ పంచాయతీ రాజుపేటలో సర్వే నెంబర్ 16 నుండి 48 వరకు సుమారు 70 ఏళ్ల నుంచి సాగు చేస్తున్న 800 కుటుంబాల రైతులకు ఇప్పటికి భూమిపై హక్కు కల్పించడం లేదని రైతులు వినతి పత్రం అందజేశారు. టీడీపీ ప్రభుత్వంలో సర్వే చేసి ఇనాం భూములుగా రిజిస్టర్ చేయించమని చెప్పారని, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇనాం భూములుగా సృష్టిస్తున్నారని, తమ భూములకు పట్టాలు వచ్చేలా.. చూడాలని అభ్యర్థించారు.

అరకు నియోజకవర్గం అనంతగిరి మండలంలో సంకుపర్తి. రెవెన్యూలో 50 గిరిజన కుటుంబాలకు చెందిన 220 ఎకరాల భూమిని ఎమ్మెల్సీ కుంభా రవిబాబు అక్రమంగా రైతుల పేరున ఉన్న భూమి తన పేరున దొంగ డాక్యుమెంట్లు సృష్టించారని గిరిజనులు వినతి అందించారు.

విశాఖ తూర్పు నియోజకవర్గంలోని ఉషోదయ జంక్షన్ లో 200 మంది దివ్యాంగుల పిల్లలతో జీవీఎంసీ స్థలంను లీజుకు తీసుకుని హాస్టల్ నడుపుతున్నామని, కరోనా సమయంలో పిల్లలు లేని సమయంలో 2021, -జూన్ 5న తూర్పు నియోజకవర్గ వైసీపీ నాయకులు అక్కరమాని వెంకటరావు, విజయనిర్మల ఆ స్థలంపై కన్ను వేసి సదరు హాస్టల్ను కూల్చేశారని నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రులు వదిలేసిన వారికి ఆవాసం కల్పించే మంచి కార్యక్రమానికి అడ్డుపడుతున్నారని వాపోయారు..

శ్రీనివాసరావు తన కుమార్తె (మైనర్) అదృశ్యం అయిందని, ప్రెసిడెంట్ కొడుకుపై అనుమానం ఉందని, కాల్ డేటా తీసి పోలీసులు కేసు నమోదు. చేసినా న్యాయం జరగలేదని వాపోయారు. హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ పోలీసులు వెనక్కి తీసుకోవాలని బెదిరిస్తున్నట్టు వినతి అందించారు.

పాడేరు నియోజకవర్గం చింతపల్లి పంచాయతీ గొందు పాలెంలో ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన 4 పంచాయతీలకు చెందిన 32 గ్రామాల్లో జీవనం పొందుతున్న గిరిజన కుటుంబాలకు చెందిన 3000ఎకరాల భూమి ముంపుకి గురి అవుతున్నాయని బాధితులు. తెలిపారు. గ్రామ సభలు నిర్వహించకుండా అనుమతులు ఇవ్వడానికి లేదని, నేను పరిశీలిస్తామని పవన్ హామీ ఇచ్చారు.

జీవీఎంసీ 92వ వార్డులోని వెంకటాపురం గ్రామస్థులు, ఎలీ పాలిమర్స్ ప్రమాదం జరిగిన నాడు ముఖ్యమంత్రి వచ్చి చనిపోయిన వారికి కోటి రూపాయలు నష్ట పరిహారం ఇచ్చారని, బాధితులు అందరికి ఇంకా అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, బాధితులకు అన్ని వైద్య పరీక్షలు చేస్తామని ఎటువంటి వైద్య పరీక్షలు చేయించ లేదని వాపోయారు. ఇప్పటికీ 190 మందికి ఎటువంటి సహాయం హామీలు నెరవేర్చలేదని ఫిర్యాదు చేశారు.


**విశాఖ సమాచారమ్**

ప్రతులకు, ప్రకటనలకు

సెల్: 9393949345

8247526179


## ఆడుదాం ఆంధ్ర" విజయవంతం చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అక్టోబర్ నెలలో జరిగే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబరు 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించే వివిధ ఆటల పోటీలలో ఎక్కువ సంఖ్యలో యువతీ యువకులు పాల్గొనేటట్లు చూడాలన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జరిగే ఈ పోటీలలో 5 అంచెలు ఉంటాయన్నారు. క్రికెట్ వాలీబాల్ కబాడీ ,ఖో ఖో, బ్యాడ్మింటన్ మొదలైన ఆటలు, యోగా టెన్నికాయిట్ మారథాన్ తో పాటు ఆయా ప్రాంతాలలో ఉండే సాంప్రదాయ ఆటలను కూడా చేర్చవచ్చని చెప్పారన్నారు. ఆటల వల్ల కలిగే ఆరోగ్యం ఆనందం అందరికీ తెలియజేయడం, శారీర దారుఢ్యం ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం దీని ముఖ్యోద్దేశం అన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఆట స్థలాలు, సామాగ్రి రిఫ్రెష్మెంట్స్ మొదలైన వాటికి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరాం,జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, గ్రామ సచివాలయం వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి మంజులవాణి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి పౌర సరఫరాల అధికారి వి ఎల్ ఎన్ మూర్తి, క్రీడా శాఖ చీఫ్ కోచ్ ఎల్.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం అధ్యక్షతన జీ-20 సమావేశం

గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జీ-20 ఆరోగ్య శాఖల మంత్రుల సమావేశంలో భాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ తొలిసారిగా సాంప్రదాయ వైద్య విధానంపై నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు ఈరోజు ప్రారంభమైంది. సదస్సును కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ తో కలిసి కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ప్రారంభించారు. ఆగస్టు 17 నుంచి 19 వరకు సదస్సు జరుగుతుంది. ప్రారంభ కార్యక్రమంలో ఆయుష్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ముంజ్‌పరా మహేంద్రభాయ్ కాలుభాయ్, గుజరాత్ ఆరోగ్య మంత్రి శ్రీ రుషికేష్ పటేల్, భూటాన్ ఆరోగ్య మంత్రి లోన్‌పో దాషో డెచెన్ వాంగ్మో, బొలీవియా సంప్రదాయ వైద్యం జాతీయ డైరెక్టర్ శ్రీమతి వివియన్ టి. కమాచి హినో జోసా కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ మాండవీయ ప్రాచీన జ్ఞానం, ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని మేళవించి 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒక భవిష్యత్తు' అనే విధానం అమలు చేస్తూ ఆరోగ్య సంబంధిత సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు సమిష్టి కృషి జరగాలన్నారు. గుజరాత్ లో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు లక్ష్య సాధనకు ఉపకరిస్తుందన్నారు. జీ-20 ఆరోగ్య శాఖల మంత్రుల సమావేశంలో భాగంగా ఏర్పాటైన సదస్సును ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహిస్తోంది.

"అందరికీ ఆరోగ్యం మరియు శ్రేయస్సు వైపు" అనే ఇతివృత్తంతో ఆగస్టు 17 నుంచి 18 వరకు జరిగే రెండు రోజుల శిఖరాగ్ర సమావేశం, ఒత్తిడితో కూడిన ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడం, ప్రపంచ ఆరోగ్యం, స్థిరమైన అభివృద్ధి సాధించడంలో సాంప్రదాయ వైద్య విధానం పాత్ర,సమగ్ర వైద్య విధానాల పాత్రను చర్చిస్తుంది.

సదస్సులో మాట్లాడిన డాక్టర్ మాండవీయ ' సాంప్రదాయ, పరిపూర్ణమైన వైద్య రంగం అభివృద్ధికి సంబంధించి అంతర్జాతీయ సదస్సులో ఆలోచనల మార్పిడి, సహకారం, అంతర్జాతీయ భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చలు జరుగుతాయి. శతాబ్దాలుగా, సాంప్రదాయ పరిపూరకరమైన వైద్యం వ్యక్తిగత, సమాజ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించింది. ఆధునిక కాలంలో కూడా సహజ, మూలికా ఆధారిత ఔషదాలు, సౌందర్య సాధనాల వినియోగం సాంప్రదాయ వైద్యం పద్ధతుల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది" అని అన్నారు.

సదస్సులో పాల్గొంటున్న ప్రతినిధులను ఆహ్వానించిన డాక్టర్ మాండవీయ " జాతిపిత మహాత్మా గాంధీ పేరును కలిగి ఉన్న గాంధీనగర్, ఈ ప్రతిష్టాత్మక శిఖరాగ్ర సమావేశానికి తగిన వేదికగా ఉంది భారతదేశం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి దిగ్గజాలు జన్మస్థలం గుజరాత్ ఘనమైన చరిత్ర , సంస్కృతి కలిగి ఉన్న కూడిన గొప్ప భూమి. స్వాతంత్ర్యం తర్వాత జాతీయ సమైక్యత పట్ల సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన అచంచలమైన స్ఫూర్తి, నిబద్ధత దేశంపై చెరగని ముద్ర వేసింది." అని అన్నారు.

గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నెలకొల్పిన గ్లోబల్ సెంటర్ ఫర్ ట్రెడిషనల్ మెడిసిన్ విజ్ఞాన కేంద్రంగా పనిచేస్తుందని డాక్టర్ మాండవీయ పేర్కొన్నారు. పనిచేస్తుంది, ప్రజలు,ప్రపంచం అభివృద్ధి కోసం ఆధునిక విజ్ఞానం తో పురాతన జ్ఞానాన్ని కేంద్రం ఏకీకృతం చేస్తుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ ఔషధం అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ "సంప్రదాయ వైద్య విధానంపై మొట్టమొదటి సారిగా ఏర్పాటైన అంతర్జాతీయ సదస్సు ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఆరోగ్య సంరక్షణ రంగంలో సరిహద్దులు దాటి ఆరోగ్య రంగం భవిష్యత్తు కోసం దేశాలను ఏకం చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణలో కొత్త శకానికి నాంది పలుకుతుంది" అని అన్నారు. సాంప్రదాయ ఔషధాలలో సహకారం, ఆవిష్కరణల కోసం అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి సార్వత్రిక ఆరోగ్యలక్ష్యాలను సాధించడంలో సాంప్రదాయ వైద్యాన్ని ఉపయోగించడానికి సదస్సు అవకాశం కల్పిస్తుందని ఆయన చెప్పారు.

గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్ మాట్లాడుతూ సాంప్రదాయ వైద్యంపై మొట్టమొదటి అన్తరాజతీయ సదస్సు నిర్వహించడం గుజరాత్‌కు ,భారతదేశానికి గర్వకారణమని అన్నారు. "అందరూ సంతోషంగాఉండాలి. , అందరూ వ్యాధి నుండి విముక్తిపొందాలి అన్న స్ఫూర్తితో భారతదేశం పనిచేస్తుందన్నారు.

భూటాన్ ఆరోగ్య మంత్రి శ్రీమతి లోన్‌పో దాషో డెచెన్ వాంగ్మో, భూటాన్‌లో అమలు చేస్తున్న సోవా రిగ్పాకార్యక్రమాన్ని వివరించారు. తమ దేశంలో సాంప్రదాయ ఔషధాలు కేవలం వైద్యం చేసే వ్యవస్థగా మాత్రమే కాకుండా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ నిర్మాణంలో కీలకంగా ఉన్నాయన్నారు.

రెండు రోజుల పాటు జరిగే సదస్సులో ప్రపంచంలోని సాంప్రదాయ ఔషధ రంగానికి వివిధ కోణాలపై వివరణాత్మక చర్చలు జరుగుతాయి. సంప్రదాయ వైద్య వ్యవస్థల వినియోగంపై అవసరం, ప్రభావం, ఆవిష్కరణ, సమాచారం, ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ ఔషధం విలువ, వైవిధ్యాన్ని ప్రదర్శించే ఒక ప్రత్యేక ప్రదర్శన కూడా నేడు శిఖరాగ్ర సమావేశంలో భాగంగాఏర్పాటు చేశారు.

కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సుధాన్ష్ పంత్, ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ కొటేచా, ప్రపంచ ఆరోగ్య సంస్థ యూరప్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ హన్స్ క్లూగే, ఆగ్నేయాసియా రీజినల్ డైరెక్టర్ డాక్టర్ పూనమ్ ఖేత్రపాల్ సింగ్ కూడా పాల్గొన్నారు. సదస్సులో ప్రపంచం వివిధ ప్రాంతాలకు చెందిన శాస్త్రవేత్తలు, సాంప్రదాయ వైద్య నిపుణులు, ఆరోగ్య కార్యకర్తలు, , ప్రజా సంఘాల సభ్యులు పాల్గొననున్నారు.

# అనుమతులు లేకుండా పెదముషిడివాడలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు



**పరవాడ, (విశాఖ సమాచారం):** గ్రావెల్ మాఫియా ఆగడాలు రోజు రోజుకీ హెచ్చు మీరుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే ఎక్కడపడితే అక్కడ మట్టిని తవ్వి అక్రమంగా తరలిస్తున్నారు. అడ్డగోలుగా గ్రావెల్ తరలిస్తూ కోట్ల రూపాయల ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. తమను ఆపే ధైర్యం ఎవరికీ లేదని, ఏం జరిగినా పార్టీ పెద్దలే చూసుకుంటారన్న కారణం చేత రెచ్చిపోతున్నారం..అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో మట్టిని తవ్వి సహజ సంపదను నాశనం చేసి కోట్లు దండుకుంటున్నారు. రాత్రి 12 గంటలకు మొదలుకొని తెల్లవారు 5 గంటల మధ్య గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. జేసీబీ యంత్రాలతో తవ్వి లారీలతో గ్రావెల్ తరలిస్తున్నారు. ముఖ్యంగా గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 365లో ఈ గ్రావెల్ మైనింగ్ భారీగా జరుగుతోంది. స్థానిక అధికార పార్టీ నాయకుడి కను సన్నలలోనే జరుగుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గత కొన్ని రోజులుగా క్రమం తప్పకుండా గ్రావెల్ తరలి పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు పైగా ఇదే స్థలాన్ని జగనన్న ఇళ్లకు కేటాయించారు. ఈ అడ్డగోలుగా గ్రావెల్ తవ్వకాలతో అక్కడ పెద్ద పెద్ద గోతులు కూడా పడ్డాయి. ఈ అక్రమ మైనింగ్ పై అటు రెవెన్యూ, పోలీస్ ఇటు మైనింగ్, విజిలెన్స్ అధికారులకు అనేక పిర్యాదులు కూడా వెళ్తున్నాయి. పలు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అయినా అధికారుల చర్యలు కనిపించక పోవడం అనేక ఆరోపణలకు తావిస్తోంది. గ్రావెల్ దొంగల నుంచి అందే అమ్యామ్యాల కారణంగానే అధికారులు అటువంక చూడటం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా అధికారుల చేతి వాటమే పెదముషిడివాడలోని గ్రావెల్ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోతుందని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పెదముసిడివాడలోని గ్రావెల్ మాఫియా ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. మరి ఈ గ్రావెల్ మాఫియా ఆగడాలకు ఆయా శాఖాధికారులు అడ్డుకట్ట వేస్తారా!.. లేక వారిచ్చే అమ్యామ్యాలకు తలొగ్గి మైనింగ్ మాఫియాకు సహకరిస్తారా అనేది చూడాలి.

# 'మ్యాజిక్ మిర్రర్'కి ఆశపడి.. రూ.9 లక్షలు నష్టపోయిన వృద్ధుడు



ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ కు చెందిన 72 ఏళ్ల వృద్ధుడు.. మ్యాజిక్ మిర్రర్ కోసం ఆశపడి నిండా మోసపోయాడు. రూ.100 లేదా రూ.500 కాదు.. అద్దం కోసం రూ.9 లక్షలు చెల్లించుకున్నాడు. ఇంతకీ ఆ అద్దంలో (మిర్రర్) ఉన్న మ్యాజిక్ ఏంటో తెలిస్తే నవ్వాలో, అమాయకుడైన వృద్ధుడిని చూసి ఏడవాలో తెలియదు. సదరు మ్యాజిక్ మిర్రర్ నుంచి చూస్తే ఎవరైనా కానీ వస్త్రాల్లేకుండా కనిపిస్తారట.

ఈ అద్దం భవిష్యత్తు గురించి చూడా చెబుతుందట. దీని విలువ రూ.2 కోట్లు అని, నాసా శాస్త్రవేత్తలు ఉపయోగించే అద్దం అంటూ వృద్ధుడికి మత్తు ఎక్కించే మాటలు చెప్పారు. ప్రాచీన కళాకృతులు, వస్తువులను సేకరించే సింగపూర్ కంపెనీ ఉద్యోగులుగా తమను పరిచయం చేసుకున్నారు. భవనేశ్వర్ కు వస్తే అద్దం అందజేస్తామని చెప్పారు. దీంతో రూ.9 లక్షలు చెల్లించుకున్నాడు. తీరా చేతికి వచ్చిన అద్దం ముఖ భాగం విరిగిపోయి ఉండడంతో దాన్ని వృద్ధుడు తిరస్కరించాడు. చివరికి ఈ కథ పోలీసు స్టేషన్ కు చేరింది. వృద్ధుడిని నిండా ముంచిన ముగ్గురు పశ్చిమబెంగాల్ రాష్ట్ర వాసులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

# రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం లలో మూడు రోజుల్లో వాతావరణ కేంద్రం వాతావరణ సూచనలు

గురువారంతేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది.భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**శుక్రవారం**

తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది.భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**శనివారం**

తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది.ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

# ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థల పరిశీలన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జోనల్ ఏరియాలు భవన నిర్మాణాల కొరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ పట్టన్ శెట్టి రవి సుభాష్, జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ సంయుక్తంగా గురువారం అనకాపల్లి జోనల్ ఏరియాలోని గాంధీనగర్, ఆర్అండ్బి గెస్ట్ హౌస్ ప్రాంతాలలో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ అనకాపల్లిలో అన్ని శాఖలకు సంబంధించి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు నిమిత్తం గాంధీనగర్, ఆర్ & బి ప్రాంతంలో ప్రభుత్వ ఖాళీ స్థలంలో కార్యాలయాలు నిర్మించేందుకు స్థల పరిశీలన చేశామన్నారు. అలాగే అనకాపల్లి గాంధీనగర్ సచివాలయం పైన సమావేశాలు నిర్వహించేందుకు సమావేశ హాలును ఆధునీకరించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఆర్అండ్బి భవనం శిధిలా వ్యవస్థలో ఉన్నందున ప్రస్తుతం అది వాడుకలో లేనందున దానిని తొలగించి ప్రభుత్వ కార్యాలయాలు, లైబ్రరీ నిర్మించేందుకు ఆ ప్రాంతాన్ని పరిశీలించామన్నారు. అనకాపల్లి జిల్లాలో ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయుటకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.

ఈ పర్యటనలో ఆర్డీవో చిన్నకృష్ణ, జివిఎంసి పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ చక్రవర్తి, పర్యవేక్షక ఇంజనీర్ రామ్మోహన్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ అధ్యాపకుల రెన్యువల్, నూతన నియామకాలకు దరఖాస్తులు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరిధిలోగల ఆరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న అధ్యాపకులకు 2023 - 2024 విద్యా సంవత్సరానికి రెన్యువల్ చేసేందుకు, నూతన నియామకాలు చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు అనకాపల్లి జిల్లా ఐడెంటిఫైడ్ కాలేజీ (ఐ డి కాలేజీ) యలమంచిలిలోని శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం నాడు ఆయన మాట్లాడుతూ అర్హులైన వారు ఈ నెల 19 సాయంత్రం ఐదు గంటలలోపు సంబంధిత కళాశాలల్లో దరఖాస్తులు సమర్పించాలన్నారు.వచ్చిన దరఖాస్తులను సంభందిత కళాశాలల వారు ఈ నెల 21వ తేదీ కి ఐడి కళాశాలాగా ఉన్న యలమంచిలి శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సమర్పించాలని ఆయా కళాశాలల యాజమాన్యాలకు సూచించారు.

**ఖాళీల వివరాలు**

**ఎలమంచిలి:** బోటని 1, కెమిస్ట్రీ 3, ఇంగ్లీష్ 1, హిస్టరీ 1, లైబ్రరీ సైన్స్ 1.

**నర్సీపట్నం:** గణితం 1, కామర్స్ 3, ఎకనామిక్స్ 1, ఇంగ్లీష్ 1, కంప్యూటర్ సైన్స్ 1 లైబ్రరీ సైన్స్ 1.

**చోడవరం:** కామర్స్ 1, బోటని 1, ఫిజికల్ డైరెక్టర్ 1.

**సబ్బవరం:** పొలిటికల్ సైన్స్ 1, ఎకనామిక్స్ 1, బోటని 1, కంప్యూటర్ సైన్స్ 1.

**నక్కపల్లి:** తెలుగు 1, ఇంగ్లీషు 1, గణితము 1, కెమిస్ట్రీ 2, కామర్స్ 1, బోటని 1, జువాలజీ 1, కంప్యూటర్ సైన్స్ 2.

**మాడుగుల :** కామర్స్ 1, ఎకనామిక్స్ 1, హిస్టరీ 1, ఫిజిక్స్ 1.

# హైదరాబాద్ ఫిలిమ్ నగర్‌లో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టివేత : నైజీరియన్ అరెస్ట్



హైదరాబాద్‌లోని ఫిలిమ్ నగర్‌లో భారీ మొత్తంలో డ్రగ్స్‌ను పట్టుకున్నారు. బెంగళూరు కేంద్రంగా డేవిడ్సన్ అనే నైజీరియన్ ఈ డ్రగ్స్ దందా నిర్వహిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు, అతడిని అరెస్ట్ చేశారు. ఆల్ ఇండియా నైజీరియన్ వెల్ఫేర్ చైర్మన్‌గా డేవిడ్సన్ ఉన్నాడు. వేల్ఫేర్ ముసుగులో డ్రగ్స్ దందా చేస్తున్నాడు. నకిలీ పాస్‌పోర్టు, వీసాతో ఇక్కడ నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. తప్పుడు సిమ్ కార్డులను వినియోగిస్తున్నాడని తేలింది.

హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ... అత్యాధునిక కార్లలో గంజాయిని తరలిస్తున్న ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇందులో ఫిలిమ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ విక్రయిస్తున్న డేవిడ్సన్‌ను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇతని వద్ద రూ.11 లక్షల విలువ చేసే ఎండీఎంఏను సీజ్ చేసినట్లు తెలిపారు. ఇతను ఇతర దేశాల నుండి డ్రగ్స్‌ను తీసుకు వచ్చి విక్రయిస్తున్నట్లుగా తెలిపారు.

# కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుకు కృషి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా లోని కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడే విధంగా ప్రిన్సిపాల్ లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో డి వి ఈ ఓ, జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల ప్రధానోపాన్యాసకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెరగాలన్నారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టుల పైన పట్టు సాధించేలా బోధన ఉండాలన్నారు. ముఖ్యంగా ఉన్న వారిలో తెలివైన వారు ఉత్సాహవంతులు అయిన విద్యార్థులు విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. విద్యా ప్రమాణాలు తగ్గడానికి గల కారణాలను విశ్లేషించుకుని తదనుగుణంగా బోధన అంశాలను రూపొందించాలన్నారు. అన్ని గ్రూపుల వారికి వార్షిక ప్రణాళిక తయారు చేసి మెరిట్ విద్యార్థులను ముందుగా గుర్తించాలన్నారు. లెక్చరర్ల బోధనలతో పాటు డిజిటల్ బోధనలు కూడా అలవాటు చేయాలన్నారు. ఉపాధ్యాయ మార్గదర్శకులుగా ఉండి కెరియర్ కౌన్సిలింగ్ ద్వారా యువతలో ఉన్న మేధాశక్తిని సమాజానికి దేశానికి ఉపయోగపడేలా వారి విజ్ఞాన స్థాయిని బట్టి అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. అవసరమైన పోటీ పరీక్షలకు ఉపయోగపడే పాఠ్యాంశాలను తయారు చేసి ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి సుజాత కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు

Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన
ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం
శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్,
వే ప్రోటీన్,
బ్రాహ్మి,
హరితకి,
సీ భక్తారన్,
శొంఠి,
తులసి,
అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కంమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED ®
HEALTH AND HAPPINESS
Compli
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776